TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని,
అనుకున్న విధంగా రాద్దాం..!!

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల

96428 44456 | 97050 43131

మంగళవారం మార్చి 17, 2026 | సంపుటి :01 | సంచిక :58 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం



- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి

మిగతాది 2లో

# శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు

## యాగప్రవేశంతో ప్రారంభం



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు.

పేజి 2లో ▶



### శాసనసభ ఆవరణలో

# తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు



మిగతాది 2లో

# భారత్‌కు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'..

## రేపు 'జగ్ లాడ్కి' రాక!



2లో..

## 18న జూన్ నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల



2లో..

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



హైదరాబాద్: ప్రముఖ రచయిత, 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' అంటూ తెలంగాణ ఆత్మను పలకరించిన అక్షర యోధుడు నందిని సిధారెడ్డిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రాసిన అనిమేష కవితా సంపుటికి ఈ పురస్కారం లభించింది. కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులే ఇతివృత్తంగా దీన్ని రచించారు. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గానూ పని చేశారు. తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని తన కలం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి.. తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తిమంతమైన పాటల ద్వారా చాటుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఓ గొప్ప ఊపునిచ్చారు.

# మార్చి 31 వకు తెలంగాన అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇరాన్‌పై దాడులకు మోదీ పర్యటనకు ఏ సంబంధం లేదు: ఇజ్రాయెల్ రాయబారి



ఇరాన్‌పై దాడులకు ప్రధాని మోదీ పర్యటనకు మధ్య ఎలాంటి సంబంధం లేదని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ వెల్లడించారు. ఈ దాడులు, మోదీ పర్యటనకు లింక్ చేస్తూ జరుగుతోన్న చర్చను తోసిపుచ్చారు. ఈ మేరకు సోమవారం జాతీయ వార్తా ఏజెన్సీతో మాట్లాడారు."ప్రధాని మోదీ పర్యటనకు ముందే మా ప్రాంతంలో పరిస్థితులు అస్థిరంగా ఉన్న సంగతి తెలిసిందే. మోదీ వెళ్లిన 2 రోజుల తర్వాత ఈ ఆపరేషన్ చేపట్టేందుకు మాకు అవకాశం లభించింది" అని అజార్ పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత ఫిబ్రవరి 25-26 తేదీల్లో భారత ప్రధాని ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా బెంజమిన్ నెతన్యాహుతో పలు అంశాలపై చర్చలు జరిపారు. ఆ తర్వాత రెండు రోజులకు ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

**హర్మూజ్ వద్దకు రండి: ట్రంప్ పిలుపు.. రాలేమన్న మిత్రులు**

ఈ పరిణామాలపై ఇటీవల కాంగ్రెస్ విమర్శలు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల పెరుగుదలకు భారత్ మద్దతు ఉందన్న భావన ప్రధాని పర్యటన కలిగిస్తోందని హస్తం పార్టీ నేత సల్మాన్ ఖుర్షీద్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

**నెతన్యాహు జీవించే ఉన్నారు..**

నెతన్యాహు ప్రాణాలు కోల్పోయారంటూ నెట్టింట్లో ప్రచారం జరుగుతోంది. దానిని అజార్ తోసిపుచ్చారు. తమ ప్రధాని జీవించే ఉన్నారని వెల్లడించారు. ఆయన ఒక కాఫీ షాప్‌నకు వెళ్లిన వీడియో ఏఐది కాదని, నిజమైనదేనని తెలిపారు. ఈ యుద్ధం వేళ పెద్దఎత్తున అసత్య ప్రచారం చక్కర్లు కొడుతోందన్నారు.


**అలీ ఖమేనీ విమానం ధ్వంసం: ఇజ్రాయెల్ వెల్లడి**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. నిన్న రాత్రి మెహ్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌పై జరిగిన దాడిలో మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి చెందిన వ్యక్తిగత విమానం ధ్వంసమైనట్లు నెతన్యాహు సేనలు వెల్లడించాయి.

TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 17, 2026

# సంపాదకీయం

## గిరిజన కలం పలుకుతోంది



గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తున్నాం అన్న పేరుతో వారికి ప్రత్యేక స్థానం ఆపాదించి వారినీ వారి ప్రాంతాలనూ ప్రత్యేక వార్తా కథనాలుగానూ, పరిశోధక అంశాలుగానూ ఎంచుకున్నాం తప్ప వారి జీవన స్థితిగతుల గురించి, వారిదైన ఆస్తిత్వం, పేదరికం, జీవన పోరాటాల గురించి ఆలోచించే తీరిక మనకు లేదు. నిన్నటిదాకా వారి గోడు వారు వ్యక్తం చేసుకునే అంత అక్షర పరిజ్ఞానం వారికి లేదు, ఉన్న కొద్ది మౌఖిక సాహిత్యమూ తెలుగు జానపద సాహిత్యంలో అంతర్భాగం అయిపోయి గిరిజన సాహిత్యం అనే పలుకే లేకుండా పోయింది. ఇప్పుడిపుడే తమకు అందుబాటులో గల తెలుగు సాహిత్యం సాయంతోనే గిరిజనులు తమ భావవ్యక్తీకరణ చేయడం ఆరంభించారు. గిరిజన యువత మొదట ఆకలి బాధ తీర్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన ఆవాస కేంద్రాల్లో చేరి క్రమేణా బడిబాట పట్టి వరి బువ్వ రుచితో పాటు అక్షరాల రుచి మరిగి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ఉపాధి బాట పట్టి తమలోని అక్షర జ్ఞానం సాయంగా సృజనాత్మకత పెంచుకొని రచయితలుగా రూపాంతరం చెందారు.

18వ శతాబ్దం నుండే ఆదిలాబాద్ ప్రాంతంలో ప్రారంభమైన గిరిజన సాహిత్యం అన్ని ప్రాంతాలకు వ్యాపించినా, అదంతా గిరిజనేతరులు రాసిన "సానుభూతి గిరిజన సాహిత్యం" అనే చెప్పాలి. 21వ శతాబ్దం ప్రారంభంలో మొదలైన గిరిజన యువత సాహితీ సృజనతో గిరిజన సాహిత్యం రూపురేఖలు మారిపోయాయి. అచ్చమైన స్వానుభవ ప్రామాణిక గిరిజన సాహిత్యం మొదలైంది. ఎవరి బాధ గురించి వారే చెప్పడంలో ఆ బాధ తీవ్రత పూర్తిగా తెలు స్తాయన్నది, ఒకరి బాధను మరొకరు చెప్పడంలో ఆ తీవ్రత పలచబడుతుంది అన్నది స్వాను భవ గిరిజన సాహితీవేత్తల వాదన. గిరిజన సమాజాన్ని విభజించుకున్నట్టే స్వానుభవ గిరిజన సాహిత్యాన్ని కూడా మైదాన ప్రాంత, అటవీ ప్రాంత గిరిజన సాహిత్యా లుగా విభజించుకోవచ్చు.

మైదాన ప్రాంత గిరిజన జాతి లంబాడాలకు లిపి లేకపోయినా వారి సాహిత్యం తెలుగు లిపి సాయంతో వెలువడుతూ 'కేంద్ర సాహిత్య పురస్కారం' పొందే స్థాయికి చేరుకుంది. ఈ సామాజిక వర్గ గిరిజనులు విద్యాపరంగా కూడా విశేషమైన కృషి చేస్తూ విశ్వవిద్యాలయ చదువులతో పాటు పరిశోధనలు సైతం చేసి వివిధ శాఖల్లో ఉన్నత, అత్యున్నత, రంగాలలో పదవులు చేపడుతున్నారు. సృజన రంగంలో కూడా విశేషంగా కృషి చేస్తున్నారు. నిజామాబాద్‌కు చెందిన సునావత్ రమేష్ కార్తీక్ నాయక్ తమ లంబాడా కుటుంబాల్లో నిత్యం చూసే సంఘటనలనే కథా వస్తువులుగా చేసుకుని వారి సంస్కృతీ సాంప్రదాయాలను ప్రపంచానికి చెప్పాలనే లక్ష్యంతో గోర్ బంజారా కథలను చక్కని శైలిలో అక్షరీకరించి 'ఢావ్లో' (విషాదగీతం) అనే కథా సంపుటి రాశాడు. 26ఏళ్ల వయసులోనే 2024 కేంద్ర సాహిత్య యువ పురస్కారాన్ని పొందిన తొలి గిరిజన యువరచయితగా చరిత్రలో నిలిచాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యుడు గోనా నాయక్ తన జీవిత చిత్రాన్ని కావ్యంగా రాసిన 'బతుకు' (2022) దీర్ఘ కవిత తొలి బంజారా గిరిజన దీర్ఘ కవితగా నిలిచింది. వీరు విశ్వవిద్యాలయ స్థాయిలో లంబాడ భాషా వికాసం కోసం విశేషమైన కృషి చేస్తున్నారు.

గిరిజన తొలి మహిళా ఉపకులపతిగా, పరిశోధకురాలిగా నిలిచిన ఆచార్య సూర్యాధనుంజయ్ 'నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ'పై పరిశోధన చేశారు. 'బంజారా నానీలు', 'కొంగు బంగారం' వంటి రచనలు చేశారు. 'కాక్లా' (2008) బంజారా కథతో ప్రసిద్ధి పొందిన తొలి బంజారా కథకుడు భూక్యా తిరుపతి కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడే. మరికొందరు బంజారా యువత కూడా తమ లంబాడా సాహితీ వికాసం కోసం కృషి చేస్తున్నారు.

రాయలసీమకు చెందిన ఎరుకల సామాజిక వర్గ తొలి గిరిజన రచయితగా పలమనేరు బాలాజీ పేరు చెప్పాలి. ఉద్యోగరీత్యా మండల అభివృద్ధి అధికారిగా ఉంటూనే రచయితగా కృషి చేస్తున్నారు. 1991లోనే కథారచనకు శ్రీకారం చుట్టినా, మొదట సాధారణ సామాజిక అంశాల కథలు రాసిన తర్వాత తమ సామాజిక వర్గ నేపథ్య కథలు రాయటం మొదలుపెట్టారు. 2009లో 'గది లోపలి గోడ' అనే తొలి గిరిజన కథ రాశారు, అనంతరం 'ఏకలవ్య కాలనీ' (2024) పేరుతో పూర్తి గిరిజన కథా సంపుటి ప్రచురించారు. నెల్లూరు ప్రాంతానికి చెందిన ఉపన్యాసకుడు వర్ధమాన గిరిజన కథా రచయిత, పరిశోధకుడు పులి చెంచయ్య తమ యానాది గిరిజన జీవితాల వాస్తవ చిత్రాలను కథలుగా వెలువరిస్తున్నారు.

సవర గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన ఆంగ్ల భాష అధ్యాపకుడు మల్లిపురం జగదీష్ ఉత్తరాంధ్ర గిరిజన జీవితాలను అద్దం పడుతూ అనేక కథలు కవితలు రాసి తొలి సవర గిరిజన కథకునిగా నిలిచారు. ఆయన రాసిన 'అక్షరాల దారిలో' (2000) తొలి గిరిజన కథ కాగా, పిదప 'శిలకోల' (2011), 'గురి' (2018) సంపూర్ణ గిరిజన కథా సంపుటాలు, 'దుర్ల' అనే కవితా సంపుటి రాశారు.

పాల్వంచకు చెందిన కోయ గిరిజన ఉపాధ్యాయని, తొలి గిరిజన మహిళ కథా రచయిత్రి పద్దం అనసూయ తెలుగు భాషపై పట్టు సాధించి చిన్నతనంలో అమ్మమ్మ చెప్పిన కథల ప్రేరణతో, తమ సంస్కృతి సాంప్రదాయాలే వస్తువులుగా కథలు రాస్తూ 'చప్పుడు' (2019) కథా సంపుటి వెలువరించారు. కేవలం కథలు రాయడమే కాక గిరిజన భాషల అనువాద కార్యశాలల్లో, సెమినార్లలో పాల్గొంటూ తమ గిరిజన సంస్కృతి గొంతును వినిపిస్తున్నారు.

మానుకోటకు చెందిన అధ్యాపక గిరిజన కవి పెనుక ప్రభాకర్ అచ్చంగా గిరిజన సంస్కృతి సమాజాల నేపథ్యంలో కవితలు రాసి 'తూతకొమ్ము' (2023) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవిగా నిలిచారు. వరంగల్ ప్రాంతానికి చెందిన మరో కోయ గిరిజన కవయిత్రి, అధ్యాపకురాలు కుంజా కళ్యాణి "నా భాషలోనే రాస్తాను, నా గొంతులోనే పలుకుతాను" అంటూ 'కంకపొద' (2024) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవయిత్రి అయ్యారు.

వ్యాస ప్రక్రియలో విశేష కృషి చేస్తున్న తొలి కోయ గిరిజన వ్యాస రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ. మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన వీరు వృత్తిరీత్యా మండల విద్యాధికారిగా సేవలు అందిస్తూనే... రచయితగా తమ సామాజిక వర్గపు మూలాలను వెతుకుతున్నారు. 'ఇప్పటికీ ఆదివాసులు వెనకడుగే...' అనే వ్యాసం 1998లో ప్రచురితమైంది మొదలు వందలాది వ్యాసాలు రాశారు. 'ఆదియోధులు అజరామరులు' (2021), 'అనంతయానం' (2024) అనే వ్యాస సంపుటాలు ప్రచురించారు. తాడ్వాయికి చెందిన కోయ గిరిజన సహోదరులు మైపతి సంతోష్, డాక్టర్ మైపతి అరుణ్‌లు తమ జాతికి చెందిన మూలాల గురించి విస్తృత స్థాయిలో పరిశోధనలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ తమ గిరిజన సాహిత్యానికి ప్రామాణికత చేకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన సంతోష్ 'నాగ పున్నమి' (2016), 'కోయ భాషా నిఘంటువు' (2018), 'కోయలిపి' (2019), పుస్తకాలు వెలువరించగా, పరిశోధక విద్యార్థి అరుణ్ 'ఆదివాసి జీవన విధ్వంసం' (2018), 'సమ్మక్క సారలమ్మ పూర్వ చరిత్ర' (2020) అనే ప్రామాణిక పుస్తకాలు రాసి మేడారం సమ్మక్క సారక్కల అసలు చరిత్ర ఆధారాలతో అందించే కృషి చేస్తున్నారు.

మొదట్లో గిరిజనేతరులు రాసిన గిరిజన సాహిత్యం నిండా గిరిజనులపై జరిగిన దోపిడీలు అవమానాలు పోరాటలే కనిపిస్తాయి, కానీ గిరిజనులు రాసుకుంటున్న సాహిత్యంలో సంస్కృతులు సాంప్రదాయాలు అవి రక్షించుకోవడంలో వారి ఆవేదనలు కనిపిస్తున్నాయి.

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం



హైదరాబాద్,: ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్‌ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్‌ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి

తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## భారత్‌కు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ దేశంలో ఇంధన సరఫరాపై ఆందోళన నెలకొన్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎల్పీజీ (గ్రా+)ని మోసుకొచ్చిన శివాలిక్ ట్యాంకర్ సోమవారం భారత్‌కు చేరుకుంది. ఈ రోజు సాయంత్రం గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌కు వచ్చింది. ఈ శివాలిక్ నౌకలో 45,000 మెట్రిక్ టన్నుల గ్యాస్ భారత్‌కు వచ్చిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధిని దాటుకొని ఈరోజు సాయంత్రం చేరుకుంటుందని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇప్పటికే వెల్లడించారు..

80వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌తో వస్తోన్న 'జగ్ లాడ్కీ' నౌక మంగళవారం భారత్‌కు చేరుకుంటుందని చెప్పారు. అలాగే పర్షియన్ గల్ఫ్‌కు పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిల్లో 616 మంది నావికులు సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు రెండురోజుల క్రితం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. అందులో ఒకటి శివాలిక్ కాగా.. మరొకటి నందాదేవి. శివాలిక్ తాజాగా భారత్ చేరుకోగా.. 'నందాదేవి' త్వరలోనే 45 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్‌ను తీసుకొని రానుంది.

## 18న జూన్ నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల

మొదటిపేజీ తరువాయి

తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2026 జూన్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) టికెట్లకు ఎలక్ట్రానిక్ డిప్‌లో పేర్ల నమోదు ఈ నెల 18న ఉదయం 10 గంటలకు తితిదే వెబ్‌సైట్‌లో ప్రారంభం కానుంది. ఈ టికెట్లకు ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం డిప్‌లో ఎంపిక చేస్తారు. డిప్‌లో ఈ-టికెట్లు పొందిన వారు మార్చి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24 ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

మొదటిపేజీ తరువాయి

శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయనపేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్య్ర సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్య్రం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఒక మనిషి త్యాగం .. ఒక జాతి గౌరవం

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఆర్చరీలో జోషితకు స్వర్ణ పతకం





**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 16:**
జాతీయ కాంపౌండ్ ఆర్చరీ విభాగంలో ఆర్చరీ పోటీలో నగరానికి చెందిన వీరవల్లి జోషిత అద్భుత ప్రతిభను కనబరిచి జూనియర్స్ విభాగంలో స్వర్ణ పతకం, సబ్ – జూనియర్స్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. హిమాచల్ ప్రదేశ్ లో మార్చి 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు 4వ ఎన్టిపిసి, నేషనల్ ర్యాంకింగ్ ఆర్చరీ టోర్నమెంట్ జరిగింది. ఈ పోటీలలో హైదరాబాద్ కు చెందిన 15 సంవత్సరాల వి.జోషిత పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చింది. మహర్షి విద్యా మందిర్ 10వ తరగతి చదువుతోంది. కొంపల్లిలోని అరుణ్ ఆర్చరీ అకాడమీలో కోచ్ అరుణ్ కుమార్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతోంది. జోషిత. జాతీయ స్థాయి ఎంపికలకు అర్హత పొందేందుకు ఈ పోటీలు ముఖ్యమైన ర్యాంకింగ్ ఈవెంట్ గా ఉందని జోషిత తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం.నాగేశ్వరరావు నియామకం



**భారతీయ వెలుగు,హైదరాబాద్,మార్చి 16:**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పెన్షనర్ల జాతీయ సంస్థ నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం.నాగేశ్వరరావు నియమితులయ్యారు. నాగేశ్వరరావు నియామకాన్ని ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ఎం. రాఘవయ్య, ప్రధానకార్యదర్శి ఎన్ఎస్ పిల్లై ప్రకటించారు. అణుశక్తి విభాగంలో మాజీ సీనియర్ అధికారిగా ఎం.నాగేశ్వర్ రావు దీర్ఘకాలం విశిష్ట సేవలందించి డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ హోదాలో పదవీ విరమణ చేశారు. తన సేవా కాలంలో అనేక ముఖ్యమైన పరిపాలనా, ఆర్థిక బాధ్యతలను నిర్వహించారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఎన్ఎఫ్ సీ, డీఏఈ రిటైరీజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందిస్తూ, రిటైరీలు, ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం కోసం చురుకుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం నారాయణగూడలో ఆయన మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన రాఘవయ్య, ఎన్ఎస్ పిల్లైలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో అగ్నిప్రమాదం.



**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.**
నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లోని బుకింగ్ కౌంటర్ లో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వర్ రూమ్ లో మంటలు ఏర్పడ్డాయి. బుకింగ్ కౌంటర్ సిబ్బంది అప్రమత్తమై సమీపంలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

## పవిత్రమైన రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి..బండి రమేష్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని దీన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయమని టిపిసిసి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంజాన్ కిట్లను ఆయన ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి రమేష్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుడు ఖలీల్ ఏర్పాటుచేసిన బియ్యం పప్పులు వంటి ఆహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఖలీల్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ బాకీ, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్ సమాఖ్య లీడర్స్ బృందం ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



శేర్లింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో పీజేఆర్ నగర్ సమాఖ్య లీడర్స్ బృందం సమావేశమై ఉమెన్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై మహిళా సోదరిమనులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ సురేష్, సీవో లు ముస్తఫా, సుజాత, సౌందర్య, మంజుల, సురేఖ, అనిత, ఫర్జనా తదితరులు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ లో బీసీలకు

# రూ.60 వేల కోట్లు కేటాయించాలి

» బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి

**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 16:**
రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ లో బీసీ మేధావులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ.. దేశంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీ వర్గాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూస్తోందని తీవ్రంగా ఖండించారు. బీసీల రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపులు వంటి కీలక అంశాల్లో కేంద్రం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బీసీలను చిన్నచూపు చూసిన రాజకీయ శక్తులు చరిత్రలో



నిలవలేకపోయాయని, అదే గతి మరెవరికైనా తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ.3 లక్షల కోట్లకు పైగా ఉండనున్న నేపథ్యంలో బీసీల జనాభా దామాషా ప్రకారం భారీ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత రెండు బడ్జెట్లలో బీసీలకు తగిన నిధులు కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొంటూ, ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.60 వేల కోట్లను బీసీ సంక్షేమం, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కులగణన ఆధారంగా బీసీల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ తీసుకురావాలని ఆయన సూచించారు. బీసీల ఓట్లతోనే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని గుర్తుచేస్తూ, ఇప్పుడు జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. "మేమెంత జనాభా... మా బడ్జెట్ అంతా" అనే నినాదంతో బీసీ వర్గాలు తమ హక్కుల కోసం మరింత ఐక్యంగా పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. బీసీలకు తగిన బడ్జెట్ కేటాయించడం కేవలం సంక్షేమ చర్య మాత్రమే కాకుండా, అది నిజమైన సామాజిక న్యాయం సాధనకు తీసుకునే చారిత్రాత్మక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, రమణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.


# జన గణన 2027 పకడ్బందిగా నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:16,**
జన గణన 2027 పథకాల అమలు, దేశ అభివృద్ధికి మూలమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారము ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జన గణన--2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు 3 రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జన గణన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమంలో పూర్తి అవగాహన కలిగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జన గణన 2027 సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా గృహాల గణన నిర్వహించ బడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించ బడునని, మార్చి1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో






తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించ నున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించ నున్నట్లు అయన తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే10 వరకు అందుబాటు లో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా, తదితర) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని, ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డుల ను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి,గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డైరెక్టరెట్ ఆఫ్ ప్లానింగ్ శాఖ జనాభా లెక్కల అధికారులు శ్రీకాంత్ నాయక్, వంగ పండు గీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జన గణన, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం శిక్షణ లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్ఓ మాంగీ లాల్, తాండూర్ డిఆర్ఓ అనిత, ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, అన్ని మండలాల తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల నిర్మాణాల్లో వేగం పెంచండి

» జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/**
జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలకు అనుగుణంగా సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఎస్ఎస్జి భవన నిర్మాణ పనులు, స్కూల్ కాంపౌండ్ వాల్ పనులు, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.
సోమవారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఎంపిడిఓ, ఎంపిఓలు, పంచాయతి సెక్రటరీలు, ఏఇ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వార సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పురోగతి,99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి నివేదిక అంశాలపై హౌసింగ్, సిసి రోడ్లు, ఎస్ఎస్ జి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఇంతకుముందే మంజూరైన పనులను వెంటనే పూర్తి చేసి రిపోర్ట్ పంపించా లన్నారు. జిల్లాలో మంజూరైన 12866 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 8560 ఇండ్లు గ్రౌండింగ్ చేయబడ్డాయని, మంజూరు





అయిన ప్రతి ఇల్లు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మంజూరైన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ముందే మంజురైన పనులు పూర్తి చేయాలనీ, ఎక్కె డెక్కడ గ్రౌండ్ కాలేని చోట తప్పని సరిగా పనులు ప్రారంభం అయ్యేల చూడాలన్నారు. ప్రతి మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు అంగన్ వాడి, గ్రామా పంచాయతి బిల్డింగ్, విఎఓ బిల్డింగ్ పనులపై దృష్టి సారించి పూర్తి చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, పంచాయతి రాజ్ ఇఇ ఉమేష్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, హౌసింగ్ పీడీ సయ్యద్ మొక్రం బాబా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు,ఉప్పల్, మార్చి 16:**
ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామంతపూర్ డివిజన్ కామాక్షిపురం కమిటీ హాల్ లో నమ్మోజు నాగలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలకు బిజెపి పార్టీ రామంతపూర్ డివిజన్ పూర్వ కార్పొరేటర్ బండారి శ్రీవాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మహిళలకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించగా, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయమ్మలు, ఆశా వర్కర్లు, ఆర్పీలను వారి సేవలను గుర్తించి సన్మానించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని చిన్నారి భరతనాట్య ప్రదర్శనతో



ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆకారపు శరణ్య, గడ్డం భవాని, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకన్న, సురేష్ రెడ్డి (జనసేన రాష్ట్ర నాయకులు), ఏఐవిఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ విశ్వకర్మ, అంబర్ పేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే స్వాతి ,కె.రేఖ విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులురామంతపూర్ డివిజన్ మహిళా వింగ్ అధ్యక్షులు ఎన్. నాగలక్ష్మి మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్‌లో మహిళల కోసం మహిళా కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరారు. ఏఐవిఎఫ్ గత 7 సంవత్సరాల నుండి మహిళలను ప్రోత్సహిస్తూ వారికి చట్టసభల్లో గౌరవం దక్కాలని ఉద్దేశంతో ఏఐవిఎఫ్ పని పనిచేస్తుందని, మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, మహిళలు తలుచుకుంటే సాధించాలని ఏమీ లేదని, రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో అవంతి ఎస్. సునీత, జి. మాధవి,ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి, నోమేశ్వరి, వి సరిత, కే విజయలక్ష్మి, వి సంగీత, ఎం రమ, కే. రత్నమాల, వరలక్ష్మి, పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించండి

» అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ
» ప్రజావాణి లో 119 దరఖాస్తులు స్వీకరణ
» జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్,మార్చి:16,**
ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వస్తారని, వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 119 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నటు వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు, ప్రజా ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి జడ్.పిసిఇఓ సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోహార్ కృష్ణకు వీసి ఆచార్య ప్రసన్న అభినందనలు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, రాజమహేంద్రవరం/అనపర్తి):**



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ లోని ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎం జోహార్ కృష్ణ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) పూర్తి చేసిన సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అభినందనలు తెలిపారు. సోమవారం యూనివర్సిటీలో వీసీ చేతుల మీదగా పీహెచ్డీ అవార్డు పత్రాన్ని కృష్ణ అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీ అవార్డును ఎం జోహార్ కృష్ణ పూర్తి చేశారని తెలిపారు. ప్రొఫెసర్ పి. పూర్ణ చంద్రరావు మార్గదర్శకత్వంలో "పర్యాటక గమ్యస్థానాల ఎంపికలపై సోషల్ మీడియా ప్రభావంపై అధ్యయనం (గోదావరి జిల్లాలు,ఆంధ్రప్రదేశ్)" అనే పిహెచ్‌డి థీసిస్‌ను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.ఈ సందర్భంగా జోహార్ కృష్ణకు రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి, ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి,విభాగాధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# మే 20న ఐఎఫ్ డబ్ల్యూజే ఎన్నికలు

» కేంద్ర సహాయ ఎన్నికల అధికారిగా మామిడి సోమయ్య
» ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ
» ఈనెల 26 వరకు నామినేషన్లు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 16:**
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) దేశవ్యాప్త ఎన్నికల షెడ్యూల్ ను ఆ సంఘం ప్రధాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి (సీఆర్వో) సంతోష్ చతుర్వేది విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిలర్లు, అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ సంఘం జాతీయ అధ్యక్ష ఎన్నికలు మే 20న ఢిల్లీలో జరుగుతాయి. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల వారీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం కొనసాగుతుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే ప్రతినిధి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కేంద్ర సహాయ ఎన్నికల అధికారి (ఏసీఆర్వో) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రెండేళ్లకోసారి ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఐఎఫ్ డబ్ల్యూజే ఎన్నికలు సజావుగా జరిగేలా తనను ఏసీఆర్వో గా నియమించడం అభినందనీయమని, తనకు అప్పగించిన ఈ బాధ్యతను సంఘం నియమ, నిబంధనల మేరకు నిజాయితీగా అమలు చేస్తానని అన్నారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికతో పాటు రాష్ట్రాల వారీగా జాతీయ మండలి సభ్యులు, రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు నామినేషన్ ల స్వీకరణ, 28న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 5న నామినేషన్ల ఉపసంహరణ, మే 20న పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది జాతీయ మండలి సభ్యులు, మరో 12 మంది రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

# శంకర్ పల్లి సిఐ గా మీర్ ముదస్సర్ అలీ నియామకం




- సేవా పౌండేషన్ సభ్యుల సన్మానం

**భారతీయ వెలుగు:శంకర్ పల్లి, మార్చి:16,**
శంకర్పల్లి మున్సిపల్ పట్టణ పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సీఐ మీర్ ముదస్సర్ అలీని సేవా పౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కొన్ని విషయాల్లో మాట్లాడడం జరిగిందని, ఈ సందర్భంగా శంకర్పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పౌండషన్ వైస్ ప్రెసిడెంట్ జయరాం రెడ్డి, జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి, జైంట్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, సభ్యులు చరణ్ పాల్గొన్నారు.

# కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో బాలాజీ నగర్ డివిజన్ ఘననీయంగా అభివృద్ధి...

» బాలాజీ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గంలో పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఘననీయంగా అభివృద్ధి చెందిందని, స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. బాలాజీ నగర్ డివిజన్లో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్ మాట్లాడారు. కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు చొరవతో నియోజకవర్గంలోని పలు డివిజన్లు ఘననీయంగా అభివృద్ధిని సాధించాలని చెప్పారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి మూడుసార్లు ఎమ్మెల్యేగా కృష్ణారావు పని చేసిన హయాంలో జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలాజీ నగర్ డివిజన్లో గతంలో పలు సమస్యలు ఉండగా ఎమ్మెల్యే చొరవతో విడతలవారీగా అభివృద్ధిని సాధించాయని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోని అధికార పార్టీపై ప్రజలంతా పూర్తిగా వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఇక్కడి డివిజన్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు స్థానికంగా రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీరు వంటి మౌలిక సదుపాయలతో పాటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. బాలాజీ నగర్ డివిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు.

# ఘనంగా బిజెపి నేత అల్లూరి రామరాజు పుట్టినరోజు వేడుకలు...

శుభాకాంక్షలు తెలిపిన వద్దేపల్లి రాజేశ్వరరావు



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు అల్లూరి రామరాజుని శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి రామరాజు ఎన్నో సంవత్సరాలుగా బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న నిబద్ధత గల నాయకుడని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సేవలో ముందుండి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు కలగాలని వద్దేపల్లి ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో నాయెబ్ రసూల్ స్వామివారి నెలవారీ ఫాతెహా..


- వేలాదిగా తరలివచ్చిన భక్తులు.



**అనుమసముద్రంపేట/ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా/ భారతీయ వెలుగు ప్రతినిధి:**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనుమసముద్రంపేట మండల కేంద్రంలో వెలసిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ హజరత్ కాజా నాయెబ్ రసూల్ స్వామివారి నెలవారీ ఫాతెహా కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. దర్గా పీఠాధిపతి శ్రీ షా గులాం నక్షబంద్ హాఫీజ్ పాషా గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.
కార్యక్రమం ప్రారంభంలో పీఠాధిపతి గారు మహల్ నుండి తన శిష్య బృందంతో కలిసి దర్గాకు ఊరేగింపుగా చేరుకున్నారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తి గీతాలతో, ఖవ్వాలీలతో మార్మోగింది. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక సలాం ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ హాఫీజ్ పాషా గారు భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మానవాళి శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. భక్తులందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ ఆయన ప్రత్యేక దువా (ప్రార్థన) చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీ షా గులాం నక్షబంద్ హాఫీజ్ పాషా గారు,వారి సోదరులు శ్రీ షా గులాం నక్షబంద్ నఫీజ్ పాషా గారు పీఠాధిపతి కుమారుడు శ్రీ షా గులాం నక్షబంద్ జునైద్ పాషా గారు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ఫాతెహా అనంతరం సజ్జాదా నషీన్ కార్యాలయం వద్ద భక్తుల కోసం భారీగా అన్నప్రసాద వితరణ చేపట్టారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా, పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 16:**



రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న సాయంత్రం 5 గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళనం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు బాలరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమరేందర్, సంయుక్త కోశాధికారి పెంటయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి వేముల రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. హిందువులను ఒకదాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలు అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలన్న లక్ష్యంతో హిందూ మేళనం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# మహిళలకు రంజాన్ రేషన్ కిట్స్, చీరలు పంపిణీ





**భారతీయ వెలుగు, మంచిర్యాల, మార్చి 16:**
రంజాన్ పండుగ సందర్భంగా.. హైదరాబాద్ లోని అన్వర్ ఉల్ ఉలూశీ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం మైనారిటీ ఫంక్షన్ హాల్ నందు పెద్ద ఎత్తున 1500 మంది మహిళలకు రేషన్ కిట్లు మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా అదిలాబాద్ జిల్లా జైనూర్ పట్టణం నందు 1500 మంది మహిళలకు రేషన్ కిట్స్ అందించడం జరిగింది.
అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరీమణులకు ఈ రంజాన్ కిట్లు అందించడం మాకు గొప్ప సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. రంజాన్ మాసం శాంతి సహనం సేవ భావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సామరస్యం పెంపొందించడంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు.
ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తున్నాడని అన్నారు.

# బేగంపేట ప్రకాష్ నగర్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమం...

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బేగంపేట ప్రకాష్ నగర్ లో సోమవారం కాంగ్రెస్ నాయకులు పర్వేజ్, సుజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముస్లింలు వందల సంఖ్యలో హాజరై అల్పాహారం విందు స్వీకరించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో పండగలు మతసామరస్యశీ గా జరుగుతాయని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సతీష్ రెడ్డి, విశాల్ సుధం, తూము సంతోష్,అరుణ్, రమాదేవి, టోచర్, అయాజ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద బిజెపి శ్రేణుల ధర్నా...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి ఎం.ఆర్.ఓ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.
అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో హామీలు ఇచ్చినా ఇప్పటివరకు వాటిలో ఏ ఒక్కదానిని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మిగిలి ఉన్న 999 రోజులు ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలక్షేపం చేస్తోందని, ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.
ప్రజల పక్షాన బీజేపీ తలపెట్టిన ఈ పోరాటంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజల పద్మయ్య, కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు కంటెస్టెడ్ కార్పొరేటర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బండలో దవాత్- ఏ - ఇఫ్తార్ కార్యక్రమం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దట్టైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన “గంగా జమునా తెహజీబ్” మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని, ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినదని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎక్కడ? -- బీఆర్ఎస్ ఆగ్రహం

– గవర్నర్ ప్రసంగంపై నిరసనగా సభ నుంచి వాకౌట్
– అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిరసన

కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలంటూ బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన గవర్నర్ ప్రసంగంలో ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే



కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా గవర్నర్ నోటి వెంట అవాస్తవాలు చెప్పించడం సరికాదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం




బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద

నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని నేతలు స్పష్టం చేశారు.

# ఆస్తి పన్ను బకాయిలపై కఠిన చర్యలు గాజులరామారం సర్కిల్‌లో భవనాల జప్తు

- పన్నులు వెంటనే చెల్లించాలని ఉప కమిషనర్ హెచ్చరిక
- తనిఖీల్లో పాల్గొన్న టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు

**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**
గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని భవనాలపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిన కొన్ని భవనాలను అధికారులు సోమవారం జప్తు చేశారు.
ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన అధికారులు, పన్ను బకాయిలు ఉన్న



భవనాలను గుర్తించి వాటిని తాత్కాలికంగా సీజ్ చేశారు. ఈ చర్యల్లో టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. భవనాల ముందు నోటీసులు అతికించి, యజమానులకు వెంటనే బకాయిలు చెల్లించాలని సూచించారు.
గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ సేవల నిర్వహణకు ఆస్తి పన్ను ముఖ్యమైన ఆదాయ వనరని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో ఇంకా పన్నులు చెల్లించని భవన యజమానులు తక్షణమే తమ బకాయిలను చెల్లించాలని ఆయన హెచ్చరించారు. లేకపోతే భవనాల జప్తు, మరిన్ని చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.
మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. నగర అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల కోసం పన్నులు సకాలంలో చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు తెలిపారు.

# పుట్టపాక గ్రామంలో సిసి రోడ్ల పక్కన మోరం వేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు

**భారతీయ వెలుగు మార్చ్ 16 సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో సిసి రోడ్ల పక్కన మోరం వేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు –
– తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్
పుట్టపాక గ్రామంలో నిర్మించిన సిసి రోడ్ల పక్కన మోరం వేయకపోవడం వల్ల రోడ్ల ఇరువైపులా కంపచెట్లు మరియు పొదలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనివల్ల పాములు ఎక్కువగా సంచరిస్తున్నాయని



గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై గ్రామ ప్రజలు అనేక సార్లు గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్ల పక్కన మోరం పోస్తామని చెప్పి, దానికి సంబంధించిన పూర్తి బిల్లును కూడా తీసుకున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.
ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు కూడా దాటవేసే విధంగా ప్రవర్తిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. రోడ్లకు సమాంతరంగా మోరం వేయకపోవడం వల్ల నాలుగు సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇలా రోడ్ల పక్కన పెరిగిన కంపచెట్లు, పొదలు వల్ల భవిష్యత్తులో గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి వెంటనే స్పందించి రోడ్లకు ఇరువైపులా మోరం వేయించి సమస్యను పరిష్కరించాలని పుట్టపాక గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

-- పుట్టపాక గ్రామ ప్రజలు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

» ఏప్రిల్ 4న కిష్టాపూర్ గ్రామంలో కరపత్రం విడుదల
» బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:16,**
మహనీయులు రాజకీయ కోవిదులు భారత ఉప ప్రధానమంత్రి హరిత విప్లవ ప్రధాత కార్మిక పక్షపాతి భారత దేశంలో అతి చిన్న వయసులో దళిత సామాజిక వర్గంలో పుట్టి ఎన్నో పదవులను అధిరోహించిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి అన్నారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ కాలం పార్లమెంట్ మెంబర్గా పనిచేసిన ఘనత



ఆయనది, ఎన్నోసార్లు ఉత్తమ పార్లమెంటరీగా పేరు తెచ్చుకున్న వ్యక్తి ఈస్ట్ వెస్ట్ పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ శాఖ మంత్రిగా ఉండి బంగ్లాదేశ్ కి విముక్తి కలిగించిన మరో గొప్ప ఘన కీర్తిని అందుకున్న మహా నీయులు ఆయన విగ్రహాన్ని ఏప్రిల్ నాలుగవ తేదీన కిష్టాపూర్ గ్రామం దోమ మండలం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాది పాల్గొంటున్నారు అన్నారు. ఈ రోజు జిల్లా హెడ్ క్వార్టర్ లోని బారాసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరుగు తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకటరెడ్డి జైయింట్ సెక్రటరీ పి ఆనంద్, సీనియర్ న్యాయవాదు లు లవ కుమార్, గోవర్ధన్ రెడ్డి, రామచంద్ర రావు, జనార్దన్ రెడ్డి, అశోక్ కుమార్ మహేష్, శుభప్రత్ పటేల్ మహేష్ రెడ్డి, సిహెచ్ వెంకటేష్, చైతన్య యూత్ అధ్యక్షులు యాదగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ ఆస్కార్‌లు పండించిన మూవీ

– ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు ’ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 17, 2026

# ఎస్‌సి కాలనీ వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటుకు చర్యలు: మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

**ఎల్కతుర్తి, మార్చి 16 భారతీయ వెలుగు**

ఎల్కతుర్తి గ్రామంలోని ఎస్‌సి కాలనీ వద్ద ఉన్న నేషనల్ హైవే 563 పై సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎల్కతుర్తి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు లేఖ రాసి, ఎస్‌సి కాలనీ వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో సర్వీస్ రో లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, విద్యార్థులు, రైతులు మరియు వాహనదారులు ప్రతిరోజూ రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై వేగంగా వెళ్లే వాహనాల కారణంగా ప్రమాదాల భయం



కూడా ఉందని గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
ప్రజల భద్రత, రోజువారీ రాకపోకల సౌలభ్యం, పక్క గ్రామాల ప్రజల ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మంత్రికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని మరియు అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తోందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించే



నాయకత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకత అని అన్నారు. ఎప్పుడూ ప్రజల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రిగారు ఇలాగే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఎల్కతుర్తి మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని స్థానిక నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగన్ అంబాల మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్ లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు.
జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని**



**దరఖాస్తులు :**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్న సాంబ పూర్ణచంద్రరావు (తండ్రి: వెంకటేశ్వర్లు) తమకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజా బస్తీ, విశ్వనాథ కాలనీ, హౌస్ నం.169/గా వద్ద 0.22 కుంటల పట్టా భూమి ఉందని తెలిపారు. ఆ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి గృహ నిర్మాణం చేపడుతున్నారని, కావున తగిన చర్యలు తీసుకొని తమ భూమిని తిరిగి తమకు అప్పగించాలంటూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీకి చెందిన ప్రజలు తమ కాలనీ సుమారు 35 సంవత్సరాల క్రితం ఏర్పడినప్పటి నుండి సీసీ రోడ్డు నిర్మాణం కోసం అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం జరగలేదని తెలిపారు. 2019లో రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పినప్పటికీ డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని పేర్కొంటూ వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన అశోక్ తమ గ్రామంలో సుమారు 10 సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ ట్యాంక్ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు సక్రమంగా నీటి సరఫరా జరగలేదని తెలిపారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు కూడా ప్రస్తుతం పనిచేయడం లేదని పేర్కొంటూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించడంతో పాటు బోర్లను మరమ్మతు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మిషన్ భగీరథ అధికారులకు ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం విట్టల్‌రావు నగర్‌కు చెందిన రావుల రాములు (తండ్రి: లేటు నారాయణ) తమకు తిర్లాపురం గ్రామం సర్వే నం.16/23/గాలో ఐదు ఎకరాల భూమి ఉందని తెలిపారు. తమ తండ్రి మరణానంతరం కుటుంబ సభ్యులు ఆ భూమిని తమ పేర్లతో సర్వే చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొంటూ వివాదంలో ఉన్న భూమిపై సర్వే ప్రక్రియతో పాటు భూమి పరిహారం చెల్లింపులు తాత్కాలికంగా నిలిపివేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూసేకరణ అధికారులకు ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న ఉకంటి రవికుమార్ (తండ్రి: వెంకట్రావు) గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేని సమయంలో నిర్వహించిన ఖర్చులు మరియు అప్పుల వివరాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో ప్రజలకు తెలియజేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం ముందు ఇండ్ల సాధన కమిటీ నిరసన

**భారతీయ వెలుగు మార్చి 17 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి**

హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో జరిగిన అన్యాయాలపై ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హుజూర్నగర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ బండారు కవిత కు వినతి పత్రం అందించారు.
ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో దశాబ్దాల కాలంగా సొంత ఇంటి కల కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న పట్టణ పేద ప్రజలకు ఆందోళన కలిగించేలా రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇండ్లలో కేవలం 805 ఇండ్లకు సంబంధించిన









జాబితాను మాత్రమే ప్రకటించారని తెలిపారు. ప్రకటించిన జాబితాలో పట్టణంలో నివాసం ఉండని, ఆస్తుల కలిగిన, గతంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన అనర్హుల పేర్లు చేర్చబడ్డాయని, అర్హులైన ఇల్లు లేని నిరుపేదల పేర్లు లేకపోవడంతో మనస్థాపానికి గురవుతున్నారని, పేదలపై కర్కశంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులను జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు చేపట్టాలని,
ప్రకటించిన జాబితాను వెంటనే సవరించి అందులో ఉన్న అనర్హుల పేర్లను తొలగించి అర్హులైన ఇల్లు లేని పేదల పేర్లను చేర్చాలని, అలాగే మొత్తం 2160 ఇండ్లకు సంబంధించిన పూర్తి లబ్ధిదారుల జాబితాను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మందడి విశాల నందిపాటి సైదులు షేక్ ముస్తఫా ఉమా రామారావు తో పాటు పట్టణ పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు

**ఎల్కతుర్తి, మార్చి 16 భారతీయ వెలుగు**

ఎల్కతుర్తి మండలంలోని గ్రామ సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.
గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను వివరించిన సర్పంచ్, ముఖ్యంగా ఎల్కతుర్తి బస్టాండ్ నుండి పోచమ్మ గుడి వరకు సీసీ రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రస్తుతం ఆ రహదారి దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటంతో వర్షాకాలంలో ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారి నిర్మాణం జరిగితే గ్రామ ప్రజలకు



ఎంతో ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా దగ్గువారిపల్లి ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు నూతన మంచినీటి బావి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.
గ్రామాభివృద్ధి కోసం అవసరమైన ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరిన సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నట్లు తెలిసింది.

## తిరుమలనగర్ హాజి బేగం ఫామ్స్‌లో ఐక్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందు





**మల్కాజిగిరి 16 మార్చ్ భారతీయ వెలుగు**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మౌలాలి డివిజన్ పరిధిలోని తిరుమలనగర్‌లో ఉన్న హాజి బేగం ఫామ్స్‌లో ఆదివారం ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రన్విత కన్స్ట్రక్షన్స్ అధినేత కే. చంద్రప్రకాష్ మరియు వారి టీం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయంత్రం ఉపవాస దీక్షను విరమించారు. రంజాన్ మాసం సహనం, సేవాభావం మరియు మానవతా విలువలను ప్రతిబింబించే పవిత్ర సమయమని కే. చంద్రప్రకాష్ తెలిపారు. సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ఇఫ్తార్ విందులు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.
అనంతరం పాల్గొన్న అందరికీ సామూహిక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, స్థానికులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# విధులు పెద్దపల్లి లో కనపడేది జమ్మికుంటలో

### డీఈవో పెద్దపెల్లి కి తెలియపరచిన ఉపాధ్యాయుడు





**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 మార్చి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు సరోత్తం రెడ్డి హాజరు అనంతరం డి.టి.ఒ / ఎస్.టి.ఓ. తదితర పనుల పేరుతో పాఠశాల నుండి బయటపడడం అంశం పై
పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియజేయడం జరిగిందని గణిత ఉపాధ్యాయుడు రాం.రాజయ్య ఒక ప్రకటన విడుదల చేశారు.
గుంపుల ఉన్నత పాఠశాల నుండి కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు పాఠశాల పని వేళలో రావడం గమనార్హం.
పలుమార్లు జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు వచ్చినప్పటికీ ఇన్ వర్డ్ అవుట్ వార్డ్ రిజిస్టర్ లో కేవలం ఒక్క మారు మాత్రమే సంతకం చేయడం జరిగింది.
ఎఫ్ ఆర్ ఎస్ హాజరు అనంతరం ఆన్ డ్యూటీ పేరుతో గుంపుల పాఠశాల ను విడిచి రావడం పై పెద్దపల్లి డి.ఈ.ఓ శారద మేడం తక్షణమే స్పందించి సదరు ఉపాధ్యాయుడు సరోత్తం రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రాం. రాజయ్య కోరారు.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘనంగా మాన్య కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు

**ఎల్కతుర్తి, మార్చి 16 భారతీయ వెలుగు**



బహుజన సమాజానికి రాజకీయ చైతన్యం కల్పించి, అగ్రకుల రాజకీయాలను బహుజన రాజకీయాలుగా మలిచిన మహానేత కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలను ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బిఆర్ అంబేద్కర్ ఆలోచనలతో ప్రేరణ పొంది "రాజ్యాధికారమే మాస్టర్ కీ" అనే నినాదంతో బహుజనులను ఏకం చేసిన గొప్ప నాయకుడు కాన్షీరామ్ అని తెలిపారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల రాజకీయ హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని కొనియాడారు. కనీస సౌకర్యాలు లేకుండా సైకిల్ యాత్రలు చేస్తూ, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి బహుజనుల హక్కుల కోసం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో దళిత మహిళ అయిన మాయావతి ను నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా నిలబెట్టిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందనిఅన్నారు. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఏకమై రాజ్యాధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రకాష్, మడిపడికే సురేష్, గొలిపెల్లి రవి, అడ్లూరి బాబు, అంబాల కిరణ్, రేణిగుంట్ల సాంబయ్య, కుక్కమూడి రాజేష్ తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి యుద్ధం వద్దు శాంతి ముద్దు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు:పల్లా నర్సింహా రెడ్డి

**భారతీయ వెలుగు న్యూస్ మర్చి 16 దేవరకొండ. జిల్లా నల్గొండ**

యుద్ధం వద్దు శాంతి ముద్దు అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని ,ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నాడు దేవరకొండ లో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరిగిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతవుతున్నారు. ఇందుకు ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం, కేంద్రంలో మోదీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణం. ఇరాన్ తమపై దాడి చేయకుండా ముందస్తు దాడి చేస్తున్నామనే పొంతనలేని సాకుతో ఇజ్రాయెల్, ఇరాన్ నాయకత్వాన్ని మార్చాలని కుటిల నీతితో అమెరికా ఆ దేశంపై ఫిబ్రవరి 28న ఏకపక్షంగా బాంబుల వర్షం కురిపింది. అత్యంత క్రూరంగా పిల్లలు చదుకునే పాఠశాలలపై క్షిపణి దాడుల చేసి 165 మంది చదువుకునే అమ్మాయిలు, టీచర్లను పొట్టన పెట్టుకున్నారు. ఆ దేశ సర్వోన్నత నాయకుడు, రక్షణ మంత్రి, ఉన్నత సైనికాధికారులు సమావేశమైన భవనంపై బాంబులు వేసి హతమార్చారు.ఇప్పటి వరకు యుద్ధంలో ఇరాన్కు చెందిన అనేక నగరాలలో జనావాసాలపై వేలాది బాంబు దాడులతో సుమారు 1900 మంది అమాయక ప్రజలు బలవ్వగా, 20 వేల మంది గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ తనపై జరిగిన దాడుల ప్రతిస్పందనగా యుఎఇ, బహ్రెయిన్, దుబాయ్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలలోని అమెరికా రాయబార కార్యాలయాలు, చమురు క్షేత్రాలపై డ్రోన్ దాడులు చేస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా రెండవసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రపంచానికే తనకు తాను రారాజుగా భావిస్తున్నాడు. పొరుగున ఉన్న కెనడాను అమెరికాలో మరో రాష్ట్రంగా మార్చుకుంటానని హూంకరించాడు. అరుదైన ఖనిజాలు కలిగిన గ్రీన్ ల్యాండ్ను తమ దేశంలో కలిసి పోవాలని హెచ్చరికలు జారీ చేశారు. ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు కలిగిన దేశం వెనిజులా. ఆ దేశంలో చమురుపై కన్నేసిన



ట్రంప్ వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన సతీమణితో పాటు ఏకంగా అర్ధరాత్రి అపహరించి అమెరికాకు తరలించుకుపోయాడు. ఇప్పుడు ఇరాన్లో తనకు అనుకూల ప్రభుత్వం రావాలని, అక్కడి పెట్రోల్ నిక్షేపాలపై నియంత్రణ సాధించాలని యుద్ధం చేస్తున్నాడు ట్రంప్. పశ్చిమాసియా ప్రాంతంలో ఆధిపత్యం కోసం ఇజ్రాయెల్ ట్రంప్ను యుద్ధానికి ఒప్పించింది. ఇప్పటికే పాలస్తీనాలోని గాజాలో మూడేళ్ళు మారణ హటరీమం సృష్టించి, 70 వేల పాలస్తీనా ప్రజల హత్యకు కారణమై, అంతర్జాతీయ న్యాయస్థానం యుద్ధనేరం కింద అరెస్టు వారెంటు జారీ చేయబడిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ రక్తదాహానికి అంతులేకుండా పోయింది. ఒకవైపు తమ దేశాన్ని విస్తరించేందుకు పాలస్తీనాను, మరో వైపు పొరుగున్న ఉన్న లెబనాన్ వంటి దేశాలను ఆక్రమించుకుంటూ పోతున్నారు.అటు ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం, ఇటు గల్ఫ్ దేశాలలో చమురు క్షేత్రాలపై దాడి, కీలకమైనో హటరీర్మూజ్ జలసంధి నుంచి చమురు ఎగుమతి నౌకలను వెళ్లనీయకుండా ఇరాన్ అడ్డుకోవడం వంటి చర్యలతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత తీవ్రమైంది. బ్యారెల్ ధర రూ.100 దాటింది.ఫలితంగా భారతదేశంలో గృహ అవసరాల గ్యాస్ ధరలు రూ.60కి పెరిగాయి. మన దేశంలో పెట్రోల్, గ్యాస్ ధరలకు కొరత లేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బైట పరిస్థితి చూస్తే తెలిపోతోంది. గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హటరీటళు ౖ మూతపడుతున్నాయి. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోవడమే కారణం. గతంలో మనకు రష్యా నుంచి సబ్సిడీ ధరకు చౌకగా లభిస్తున్న చమురును అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం కేంద్ర ప్రభుత్వం వదులుకుంది. రష్యా మాదిరిగానే



డాలర్లు కాకుండా ఇరు దేశాల కరెన్సీతో మనకు చమురును అమ్ముతున్న ఇరాన్ను సైతం అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిడితో వదులుకున్నాం. ఇరాన్పై యుద్ధం విషయంలో కూడా ఆ దేశాలకే పరోక్ష మద్దతు పలుకుతోంది మోదీ సర్కార్. ఫలితంగా గల్ఫ్ నుంచి చమురు, గ్యాస్ రావడానికి ఇబ్బందులు పడుతున్నాం.. ఇది పూర్తిగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వైఫల్యమే కారణం.

నెల రోజుల పాటు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు అనుమతిస్తున్నామంటూ అమెరికా ప్రకటించి భారతదేశ సార్వభౌమాధికారాన్ని అవమానించింది. గతంలో ఆలీనోద్యమానికి రూపకర్తలమై ప్రపంచ వర్ధమాన దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశ విదేశాంగ విధానం ఇప్పుడు అమెరికా కనుసన్నల్లో నడిచే దుస్థితి ఏర్పడడం అత్యంత విచారకరం.అటు సామ్రాజ్యవాదకాంక్ష, పెట్రోలుపై ఆధిపత్యం కోసం డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా అంతర్జాతీయ చట్టాలను, దేశాల సార్వభౌమాధికారాలను, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. ఐక్యరాజ్య సమితిని నిర్వీర్యం చేసింది. అడ్డగోలుగా ఇతర దేశాలపై యుద్ధాలకు కాలుదువ్వుతోంది విమర్శించారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,నీలా వెంకటయ్య,కిన్నెరా యాదయ్య నాయకులు జూలూరి జ్యోతిబస్,జక్క మాధవ రెడ్డి,ఎండి మైనొద్దీన్,శ్రీపతి భూపాల్ రెడ్డి,కాటం గోవర్ధన్,కందుకూరి శ్రీను, సంకెపల్లి మోహన్ రెడ్డి, పాత్లావత్ గోపి,గంగలి పుల్లయ్య, కోలుకులపల్లి కృష్ణయ్య, కిన్నెరా భారీములు, బొమ్ము రామాజనేయులు,పుప్పాల గిరిప్రసాద్,పగిల్లా బుచ్చయ్య, గంగలి పర్వతాలు,పల్లె కృష్ణయ్య, ఏషామోని మల్లేష్,సైదులు,వంకుదావత్ రాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి.

- **పోలీస్ అధికారులు,కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ హెచ్ ఓ లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.న్యాయాధికారులతో సమన్వయం



పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు.ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటి సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.5ూ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యా ఉపాధి వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి..

- **సిపిఎం పార్టీ మండల నాయకులు.**

**దామరచర్ల మండలం.మార్చి 16.భారతీయ వెలుగు**

అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెడుతున్న బడ్జెట్ లో విద్యా,ఉపాధి,వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల నాయకులు డిమాండ్ చేసారు,మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలనీ ముఖ్యంగా ఈ బడ్జెట్ లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,వైద్య,విద్యా రంగాలతో పాటు వ్యవసాయ రంగాన్ని గూడా అధిక నిధులు కేటాయించి రాష్ట్ర రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు,అలాగే గతంలో ఈ రంగాలకు అర కోర నిధులను కేటాయించి దానిలో సగం



కూడా ఖర్చు చేయకుండా ఈ రంగాలను నీరుగార్చే ప్రయత్నం చేశారని కాబట్టి అలా కాకుండా అధికంగా నిధులను విడుదల చేయాలని అన్నారు,వేసవి కాలంలో పండించిన వరి ధాన్యానికి కూడా బోనస్ ఈ బడ్జెట్ లో ప్రకటించాలని నల్లగొండ జిల్లాలో ఒక ఐటిడిఏ ఏర్పాటు చేయాలని దీనివలన ఈ ప్రాంతంలోని గిరిజనులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యాలు కల్పించి వారి జీవన ఉపాధికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బైరం దయానంద్,ఎర్ర నాయక్,ఖాజా మొహిద్దిన్,సుభాని,వెంకట్ రెడ్డి,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన బీజెపి నాయకులు.

**దామరచర్ల మండలం.మార్చి 16.భారతీయ వెలుగు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా కానీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయారని బిజెపి నాయకులు ఆరోపించారు,ఇట్టి విషయమై మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతిపత్రం అందచెశారు,అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ బడ్జెట్ సమావేశాలలో విద్యా,వైద్యం, వ్యవసారంగానికి పెద్దపీట వేసి బడుగు బలహీన వర్గాలను మరియు రైతులను ఆదుకోవాలని అన్నారు.ఇట్టి



కార్యక్రమంలో జిల్లా నాయకులు బార్ కౌన్సిల్ మెంబర్ మాదర బోయిన సత్యనారాయణ,జిల్లా నాయకులు ఈగ సైదారావు,బొచ్చు జానకి రామ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మేష్యా నాయక్,మండల నాయకులు మోదాల కృష్ణంరాజు యాదవ్,అనిపిరెడ్డి నాగిరెడ్డి,నిమ్మల విజయ్,రాజేష్,శ్రీను,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలను నియంత్రించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన...

- **పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం..**
- **సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్.**

**దామరచర్ల మండలం.మార్చి 16.(జనసముద్రం న్యూస్):**

కేంద్ర ప్రభుత్వ పాలకవర్గం గత 13 సంవత్సరాల నుండి పెట్టుబడి వర్గాన్ని పెంచి పోషిస్తుందని నిరంతరం ప్రజలపై అధిక ధరలను పెంచి భారం మోపుతున్నారని సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు,మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ నిత్యవసరాల ధరలను తగ్గించి సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు,అనంతరం సిపిఐ పార్టీ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం



కార్మిక చట్టాలను కాలరాసి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి అధిక ధరలను పెంచేసి కేంద్ర పాలకవర్గం మొత్తం పెట్టుబడిదారి వర్గాలను పెంచి పోషిస్తున్నారని ఇకనైనా ధరలను నియంత్రించకపోతే పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి దేశవ్యాప్త ఆందోళన చేయక తప్పదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత,సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య,గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి,భాగం శేషయ్య,శుద్ధ బోయిన రాములు, వెంకన్న,వినయ్, యశ్వంత్,రమేష్,నరసింహ,సాంబ,శివాజీ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై దూప దీప నైవేద్య అర్చక సంఘం నిరసన

- **దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ**

**ఎల్కతుర్తి మార్చి 16 భారతీయ వెలుగు**

తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మండల సామెల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ నాయకత్వం వహించారు. అనంతరం అర్చక సంఘం ప్రతినిధులు తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అర్చక వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఇటువంటి




వ్యాఖ్యలను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అన్నంబొట్ల పనికుమార్ శర్మ, మంత్రమూర్తి ప్రసాద్ శర్మ,శ్రీరామ శర్మ, గౌరవ సలహాదారు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, కోశాధికారి హరికృష్ణ శర్మ, సభ్యులు శంకర శర్మ, గోవింద మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్ మున్సిపాలిటీ 13 వార్డ్ కౌన్సిలర్ అనూష శ్రీశైలం తో కలిసి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు.చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారాల గురించి మరియు సేవల గురించి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్.



అదేవిధంగా 13వ వార్డులో మంచినీటి సమస్య ఉండటంతో మున్సిపాలిటీ సిబ్బందిని పిలిచి స్టక్ అప్ అయినా మంచినీళ్లు పైపు లను జెసిబి సహాయం తో మంచి సమస్య పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్,రాము,గణేష్, తదితరులు



TGTEL/26/A0320
BVB భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 17, 2026

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మార్చి 16, 2026:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ యూనియన్ ప్రతినిధులు దేవేందర్, రజిత తమ దరఖాస్తులో ఎం సి సి ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ లకు గత 10 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రస్తుత నిత్యవసరాల దృష్ట్యా పరిశీలించి అందించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని 17వ వార్డు షంషేర్ నగర్ స్కూల్ చెందిన లక్ష్మణరావు తమ ప్రాంతంలోని ప్రభుత్వ వాటర్ ట్యాంక్ ను మున్సిపల్ అధికారుల సమన్వయం లేకుండా కూల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జి సమర్పించారు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన కోట లక్ష్మి తన భర్త వికలాంగుడని, తన కుమారుడు 7వ తరగతి చదువుతూ గురుకుల పరీక్ష రాసాడని, సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని కొత్తూరు గ్రామ రైతులు తాము గత సీజన్ లో పండించిన సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలలో విక్రయించామని, ఇందుకు గాను బోనస్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహద్ హుస్సేన్ గ్రామ శివారులో తనకు గల భూమి నుండి కొంత భాగాన్ని ఇతరుల పేరుట అక్రమంగా పట్టా చేశారని, ఈ పట్టాను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు ఎన్నికలను నూతన సభ్యుల పేర్లు నమోదు చేసే వరకు నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ తమ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న భూమిని వారు మరణించినందున వారసలమైన తమ పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారుఅనంతరం ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని తెలిపారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులములు, షెడ్యూల్ తెగల వసతి గృహాలలో ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించాలని, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాలలో వరదల కారణంగా ఇబ్బందులకు గురయ్యే గృహ నివాసాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమర్పించే నివేదికల ఆధారంగా ప్రజా ప్రయోజనార్థం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్స్ ఫ్లూ లేదు.. అవి కొక్కెర వ్యాధి లక్షణాలు...

**- క్షేత్రస్థాయిలో పర్యటించి పలు కోళ్ల పారాలను తనిఖీ చేసిన....**

**- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి16 భారతీయ వెలుగు





వివిధ దినపత్రికల్లో వచ్చిన
బర్డ్ ఫ్లూ భయం అనే కథనానికి పశుసంవర్ధక శాఖ అధికారి స్పందిస్తూ పాపన్నపేట, కొల్చారం పౌల్ట్రీ ఫార్మ్స్ ఆయన పరిశీలించడం జరిగింది.డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో పాపన్నపేట మండలం కొత్త లింగయపల్లి గ్రామానికి చెందిన కడాలి ప్రవీణ్ గౌడ్ గారి (2) పౌల్ట్రీ షెడ్ (5000 కెపాసిటీ) ను సోమవారం స్థానిక పశు వైద్య సహాయకులు డా. ప్రవీణ్, వెటరినరీ సిబ్బంది సందర్శించడం జరిగిందని, 20 రోజుల క్రితం విడతల వారీగా సుమారు 800 నుండి 1000 కోళ్ళు చనిపోయాన్నందువలన షెడ్ లో ఉన్న అన్నీ కోళ్లను సదరు కంపెనీ వారు అప్పుడే అమ్మివేయడం జరిగినది. ప్రస్తుతము షెడ్ లో ఎటువంటి కోళ్ళు లేవు. స్థానిక పశు వైద్య సహాయకుడి కథనం ప్రకారం ఇట్టి షెడ్ లలో బర్డ్ ఫ్లూ కి సంబంధించిన ఎటువంటి లక్షణాలు లేవన్నారు . మెదక్ జిల్లాలో కోక్కేర వ్యాధి లక్షణాలు ఎక్కువగాకనపడుతున్నాయి. కావున మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి లేదని వెల్లడించారు.
ఇట్టి విషయమై జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి, వెంకటయ్య మెదక్ జిల్లాలో ఉన్న అన్నీ పౌల్ట్రీ షెడ్ యాజమాన్యాలకు అప్రమత్తం గా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందులో భాగంగా పౌల్ట్రీ షెడ్ యజమానులు తమ వ్యాపారాలపై ప్రభావం చూపుతుందనే భయంతో కోళ్ళు చనిపోతుందన్న సమాచారాన్ని దాచిపెట్టకూడదు అని అధికారులకు వెంటనే తెలియచేయాలి అని సూచించారు. కోళ్లలో ఆకస్మిక మరణాలు సంభవిస్తే స్థానికవెటరినరీ డాక్టర్ కు వెంటనే తెలియచేయాలి. షెడ్ లను ఎప్పటికప్పుడూ బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రంగా ఉంచుకోవాలి, షెడ్ లోపల సానిటైజేషన్ చేపించకోవాలి. షెడ్ లోకి కొత్త వ్యక్తులను అనుమతించకూడదు. వేసవి కాలంలో ఎండల తీవ్రత వలన కొళ్లలో వ్యాది నిరోధక శక్తి తగ్గి కోకెర వ్యాధి మరియు కాకసిడీయే వ్యాదులు వచ్చే అవకాశం ఉన్నందున వేసవి కాలంముగిసే అంత వరకు కొత్తగా కోళ్లను తీసుకోరాకుడదు అని సూచించడం జరిగినది. ఉన్న కోళ్లను త్వరగా అమ్మివేయాలని సూచించారు . ఎండల తీవ్రత అధికం గా ఉన్నందు వలన షెడ్ లలో ఉన్న కొళ్ళకు నీరు ఎక్కువగా ఉండే విధంగా చూసుకోవాలి, షెడ్ చల్లని వాతావరణం ఉండే విధం గా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని పౌల్ట్రీ షెడ్ యజమానులకు సూచించారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి..

**ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరన్న నాయక్ డిమాండ్.**

దామరచర్ల మండలం.మార్చి 16.భారతీయ వెలుగు



ఈ నెల 20వతేదీన అసెంబ్లీలో ప్రవేశ పెట్టె రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండ జిల్లా నాయకులు వీరన్న నాయక్ డిమాండ్ చేసారు,మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ విద్య అనేది సమాజ అభివృద్ధికి,దేశ భవిష్యత్తుకు మూలస్తంభం అయినప్పటికీ ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని రాష్ట్రంలో పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని అనేక విద్యాసంస్థలలో భవనాలు,తరగతి గదులు,ల్యాబొరేటరీలు,లైబ్రరీలు హాస్టల్ లు సరిపడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధ్యాయుల పోస్టులు భారీగా ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఇంజినీరింగ్,డిగ్రీ,పీజీ చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలు 8,500 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని ఇవి వెంటనే విడుదల చేయాలని,వాటిని బడ్జెట్ లో చేర్చి తక్షణం బకాయిలు విడుదల చేయాలని వీటిపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఎస్ఎఫ్ఐ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు,పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఈ బకాయిల వల్ల చదువులు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం విద్యను వ్యయంగా కాకుండా పెట్టుబడిగా భావించి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించి ప్రభుత్వ పాఠశాలలు,కాలేజీలు,యూనివర్సిటీలను బలోపేతం చేయడం ద్వారా అందరికీ నాణ్యమైన సమానమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు,అలాగే విద్యార్థుల ప్రాథమిక అవసరాలైన వసతి,భోజనం,విద్యా సౌకర్యాలను ప్రభుత్వం బాధ్యతగా కల్పించాల్సి ఉండగా వాటిని ఖరీదుగా మార్చడం వల్ల పేద,మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని గత బడ్జెట్‌లో విద్యకు కేవలం 7.56 శాతం నిధులు మాత్రమే కేటాయించడం వల్ల యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కొరత,సిబ్బంది కొరత,హాస్టల్ సమస్యలు పెరిగిపోయాయని ఈ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం విద్యార్థులపై అదనపు భారం మోపడం సరైనది కాదని అదేవిధంగా యూనివర్సిటీలకు వాటి అవసరాల మేరకు బ్లాక్ గ్రాంట్లు పెంచి పెండింగ్‌లో ఉన్న ఇంజినీరింగ్,ఫార్మసీ విద్యార్థుల ఫీజులను వెంటనే విడుదల చేయాలని యూనివర్సిటీలలో టీచింగ్ పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయని వాటిని తక్షణమే భర్తీ చేసి రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సంఘటితం చేసి ఉద్యమాలు చేపడతామని అన్నారు.

# అశ్వాపురం మండలంలో అక్రమ ఇటుక బట్టీల దందా..





**•అడవిని నరికి ప్రకృతిని నాశనం చేస్తున్న వ్యాపారులు.**

**•అశ్వాపురం మండలంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు -- అడవి కలపను ఇంధనంగా వాడుతున్న వ్యాపారులు -- స్పందించని ఫారెస్ట్ అధికారులు.**

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు, రామవరం భీమవరం బిజీ కొత్తూరు, సీతారామపురం పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న ఇటుక బట్టీలు ప్రకృతిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఇటుక బట్టీల యజమానులు అడవుల్లోని చెట్లను విచ్చలవిడిగా నరికి వాటిని ఇంధనంగా ఉపయోగిస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇటుక బట్టీల వ్యాపారులు పెద్దఎత్తున అడవి కర్రలను నరికి ఇటుక బట్టీలకు ఇంధనంగా ఉపయోగించడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు."అడవిని కాపాడాల్సిన అధికారులు చూస్తూ ఉండడం బాధాకరం" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ, కాలుష్యం కారణంగా పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. పర్యావరణానికి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతున్న ఈ అక్రమ కార్యకలాపాలపై అధికారులు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది."పత్రికల్లో పదేపదే వార్తలు వస్తున్నా ఫారెస్ట్ శాఖ నుంచి స్పందన లేకపోవడం అనుమానాస్పదం" అని స్థానికులు విమర్శిస్తున్నారు.అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టీల వ్యాపారులు కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారని, మరోవైపు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు చెబుతున్నారు.

**"అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదు...**

అక్రమ వ్యాపారులు మాత్రం యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు" అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇది ఐదవ షెడ్యూల్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చట్టాలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఇటుక బట్టీలను తక్షణమే మూసివేసి, అడవిని రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
"ప్రకృతిని కాపాడాలంటే అక్రమ ఇటుక బట్టీలను వెంటనే ఎత్తివేయాలి" అని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మార్చి 16, 2026 :

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేట లోని చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుడు లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భాను రెడ్డికి ఘన నివాళి



మల్కాజిగిరి భారతీయ వెలుగున్యూస్ మార్చ్ 16
దేశ రక్షణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరుడు, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి కుమారుడు లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భాను రెడ్డి తృతీయ వర్ధంతి నేడు జెటీఆస్ - ఆనందబాగ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించబడింది.?ఈ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు, వినయ్ భాను రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దేశ రక్షణలో వినయ్ భాను రెడ్డి ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలను, వారి త్యాగాన్ని నాయకులు కొనియాడారు.ఆయన అమరత్వం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, దేశ సేవలో ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని సంపత్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వినయ్ భాను రెడ్డి కుటుంబ సభ్యులు మరియు మల్కాజిగిరి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజలి ఘటించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 17, 2026

# అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 16, 2026:**





అధికారులు తమ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కార్మికులు, గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఉపాధి కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించి ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, చెత్త సేకరణ, శుభ్రత నిర్వహణ, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక వందన పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత లను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్దేశిత విస్తీర్ణంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఇందిరమ్మ ఇల్లు కేటాయించబడి నిర్మాణం చేపట్టని మహిళతో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమారం తహసిల్దార్, సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, మండల పంచాయతీ అధికారి, సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామిగుట్ట వద్ద నిర్మించిన సింగల్ బెడ్ రూమ్ఇళ్ల లబ్ధిదారుల ఆందోళన ధర్నా

**భారతీయ వెలుగు న్యూస్ మార్చి17 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్**





హుజూర్నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట దగ్గర నిర్మించిన సింగిల్ బెడ్ రూమ్ ఇలా లబ్ధిదారులు ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించినారు తాసిల్దార్ బండారు కవిత వినతి పత్రం అందించినారు ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎలుక మాట్లాడుతూ పట్టణంలో దశాబ్దాకాలముగా సొంత ఇంటి కల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పట్టణ పేద ప్రజలకు ఆందోళన కలిగించేలా ఇండ్లకు సంబంధించిన జాబితాను ప్రకటించడం జరిగింది పట్టణంలో నివాసం ఉండని ఆస్తులు కలిగిన గతంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన అనాహరుల పేర్లను చేర్చబడ్డాయి అర్హులైన పేద వాళ్లకు ఇల్లు లేని నిరుపేదలకు పేర్లు లేకపోవడంతో మనస్థాపానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షుడు ఎలుక స్వామి గౌడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# దశ దిన కర్మకు హాజరైన యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య

- దశ దిన కర్మకు హాజరై మృతుడి కుటుంబాన్ని పరామర్శించి. ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య గారు.......
- కొత్తురు గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు , త్వరగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని కోరారు.......

**భారతీయ వెలుగు తాడ్వాయి మండల ప్రతినిధి దుబాసి సుధాకర్**





తేదీ:- 16.03.2025 సోమవారం అనగా ఈరోజున తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపయ్య గారి బాబాయ్-జాలిగపు.భద్రయ్య గారు ఇటీవలకాలంలో మరణించగా,,వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి,కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య గారు.....
ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.... ,
ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని కోరారు....
ఈ కార్యక్రమంలో ..ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల.భరత్ కుమార్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి-దేవరనేని నేపాల్ రావు, ఊరట్టం ఉప సర్పంచ్ కాక రంజిత్ , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ , వర్డ్ మెంబర్ దేవులపల్లి రాజయ్య , సీనియర్ నాయకులు పోలేబోయిన రాంబాబు , జిల్లా యువజన నాయకులు
కన్నెబోయిన.తిరుపతి(మొండన్న),సతీష్, బండి.రమేష్ , చర్ప నేతాజీ , సందీప్ , మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , సంపత్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విజయేందర్ రెడ్డి

- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- డివిజన్లోనే నెంబర్ వన్ కాలనీగా అభివృద్ధి చేస్తా

**హైదరాబాద్ భారతీయ వెలుగు న్యూస్ :**



రామంతపూర్ బగయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. కాలనీ ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తైంది.వెంకట సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల కోసం నామినేషన్ల స్వీకరణ జరిగింది.ఈ ఎన్నికల్లో కాలనీకి చెందిన యువ నాయకుడు విజయేందర్ రెడ్డి (చింటూ) తన నామినేషన్ దాఖలు చేశారు. ఇతర అభ్యర్థులు ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో విజయేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది.నామినేషన్ ప్రక్రియ బీరప్ప దేవాలయం లో కాలనీ ప్రజల సమక్షంలో జరిగింది. కాలనీవాసులు విజయేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు.
ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, రహదారుల సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని విజయేందర్ రెడ్డి తెలిపారు.కాలనీ ప్రజల సహకారంతో వెంకట సాయి నగర్ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎటువంటి పోటీ లేకుండా ఎన్నికలు ముగియడం కాలనీ ఐక్యతకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, యువకులు విజయేందర్ రెడ్డిని ఘనంగా అభినందించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగియడం కాలనీలో ఐక్యతను మరింత బలపరిచిందని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, ఎన్నికల కమిటీ సభ్యులు రవి, సంజీవ, రవి శర్మ, శంకర్, శ్రీనివాస్ గౌడ్ స్వామి, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లించండి.. వడ్డీ మాఫీ పొందండి: జీహెచ్ఎంసీ పరిధిలో ముమ్మరంగా 'ఓటీఎస్' ప్రచారం.

- పన్ను కట్టకపోతే చర్యలు తప్పవు.. ఆన్లైన్లోనూ చెల్లింపులకు అవకాశం: కమిషనర్ ఆర్వీ కర్ణన్.
- థియేటర్లు, సోషల్ మీడియాలో 'ఓటీఎస్' ప్రచారం.. గడువు మరో 15 రోజులు మాత్రమే!
- పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్.. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో జిహెచ్ఎంసి ముందడుగు.

**హైదరాబాద్ భారతీయ వెలుగు**




ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీతో పన్ను చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. మార్చి 31 వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) స్కీమ్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యూర్ ఏరియాలో 28 లక్షల 8 వేల ఆస్తి పన్నుదారుల్లో 16 లక్షల 80 వేల మంది చెల్లించారని చెప్పారు.
సోమవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో ప్రాపర్టీ టాక్స్ ఓ టి ఎస్ స్కీం వివరాలు వెల్లడించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రెవెన్యూ అదనపు కమిషనర్ ప్రియాంక అల, సానిటేషన్ అదనపు కమిషనర్ రవి కిరణ్, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

క్యూర్ ఏరియా పరిధి జీహెచ్ఎంసీ,ఎంఎంసీ ,సిఎంసీ లో గత ఆర్థిక సంవత్సరం ఇదే రోజు నాటికి ఆస్తి పన్ను వసూళ్లు 1984 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నేటి వరకూ రూ.2,186 కోట్ల పన్ను వసూలైందన్నారు.పన్ను చెల్లింపుల్లో పారదర్శకత, జవాబుదారితరాన్ని పెంపొందించేందుకు ఆన్లైన్ విధానంలో ప్రాపర్టీ టాక్స్ స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మీ సేవ,ఋఋఋ స్త్రష్ట్రఎఃి.త్రశీఱ.ఱఅ పోర్టల్, సిటిజన్ సర్వీస్ సెంటర్, మై క్యూర్ లలో ఆస్తి పన్ను దీర్ఘకాలికంగా చెల్లించని వారి పై జిహెచ్ఎంసి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. పన్ను చెల్లింపుతో పాటుఅసెస్మెంట్ , కరెక్షన్ సహా అనేక సేవలు మై క్యూర్ అప్లికేషన్ లో అందుబాటులో ఉంటాయన్నారు.సాంకేతికత
దన్నుగాజిహెచ్ఎంసి పరిధిలో సుపరిపాలన అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కర్ణన్ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం లో భాగంగా కార్యక్రమం ప్రారంభమైన ఈ నెల 6 నుంచి 16 వ తేదీ వరకూ జీహెచ్ఎంసీ పరిధిలోని 6 జోన్లు, 30 సర్కిల్ కార్యాలయాలు, 150 వార్డుల పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయాల క్లీనింగ్, ఫైల్స్ క్లియరెన్స్,జీవీపీ ల మ్యాపింగ్ , ఎలిమినేషన్ చర్యలు, సి అండ్ డి వేస్ట్ తొలగింపు, ఫోబ్స్ , రుబ్స్ , అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్ లు, ఫైర్ సేఫ్టీ, ఈ వేస్ట్ మెగా డ్రైవ్, ప్రజా మరుగుదొడ్ల క్లీనింగ్, నిర్వహణ పై ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టామని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో పారిశుద్ధ్యంపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లు ఉండొద్దన్న లక్ష్యంతో పని చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. అలాగే మెగా ఈ-వేస్ట్ డ్రైవ్ ను సక్సెస్ ఫుల్ గా చేపట్టామని కమిషనర్ కర్ణన్ తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలు కాలంలో పారిశుధ్యం పై మరింత ఫోకస్ పెట్టి గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చి దిద్దుతామని కమిషనర్ తెలిపారు.ముమ్మరంగా ప్రాపర్టీ టాక్స్ ఓ టీ ఎస్ ప్రచార కార్యక్రమాలు ప్రాపర్టీ టాక్స్ ఓ టి ఎస్ గడువుకు ఇంకా 15 రోజులే ఉన్నందున ప్రజలను చైతన్యం చేసేందుకు ఈ ఓ టి ఎస్ స్కీమును క్యూర్ ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇప్పటి వరకూ 100 బస్ షెల్టర్ ల ద్వారా ప్రచారం చేస్తున్నాం. ఓ టి ఎస్ పై ప్రత్యేక ప్రచార వీడియోలు, ఆడియో లు సిద్ధం చేసి కేబుల్ న్యూస్ ఛానల్ , ఫ్ ఎం రేడియో లు, సోషల్ మీడియా ద్వారా క్యూర్ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. సి యూ ఆర్ ఇ వ్యాప్తంగా ఉన్న థియేటర్ లలో ప్రచారం కోసం రెండు ప్రత్యేక వీడియోలు రూపొందించాం.
వీడియో ల కోసం సీబీఫ్ నుంచి అనుమతులు కూడా తీసుకున్నాం. రేపటి నుంచి థియేటర్ లలో కూడా ప్రచార వీడియోలు ప్రదర్శిస్తాం. అలాగే ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో రానున్న రోజుల్లో మరింత విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

# పవర్ మేక్ కంపెనీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం,






**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 16:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో గల, పవర్ మేక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మదన్మోహన్, చీఫ్ (ఓ అండ్ ఎం) నరసింహారాజు, పాల్గొన్నారు, ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి ఈడి. సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ, రక్తదానం అనేది అనేకమంది ప్రాణాలను రక్షించగల గొప్ప సేవ అని, సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాల్లో ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని అన్నారు, రక్తదాన శిబిరంలో సుమారుగా 70 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్, సింగరేణి అధికారులు డి. పంతుల, డీజీఎం ( పర్సనల్) డి. కిరణ్ బాబు, డాక్టర్ జానకి, అఖిల్ కపూర్, పవర్ మేక్ ప్లాంట్ హెడ్ మధు, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ ప్రేమ్ సాయి, పాల్గొన్నారు,

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 16;**




భీమారం కోదండ రామాలయం వద్ద నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, సోమవారం రోజున భీమారం మండల విద్యుత్ ఏఈ బండ శంకర్ కు, కోదండ రామాలయం ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దుర్గం రాజు వినతిపత్రం అందజేశారు

## రావుల శేషగిరికి ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ మున్సిపల్ కో–కన్వీనర్‌గా నియమితులైన కార్పొరేటర్ రావుల శేషగిరికి న్యూ లాల్ బహదూర్ నగర్‌లో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఎన్ఎల్‌బీ నగర్ కమిటీ హాల్ నుంచి సన్నాయి మేళాలతో ర్యాలీగా హనుమాన్ ఆలయం వరకు తీసుకువచ్చి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీలకతీతంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనపై ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రావుల శేషగిరి కాలనీలో జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ ప్రజలతో ఆత్మీయ సంబంధాలు కొనసాగిస్తున్న నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన న్యూ లాల్ బహదూర్ నగర్, వివేకానంద నగర్ కాలనీలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలి

## యుద్ధోన్మాదానికి చెక్ పెట్టాలి: సీపీఐ ఆందోళన

» జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ వద్ద ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన
» సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్

**జగద్గిరిగుట్ట, మార్చి 16 భారతీయ వెలుగు**
అంతర్జాతీయ యుద్ధాల ప్రభావంతో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని, ప్రపంచంలో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లను ప్రదర్శిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోని దేశాలపై ఆధిపత్యం



సాధించాలని అమెరికా ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేపడుతున్న యుద్ధోన్మాద విధానాలను ప్రపంచ ప్రజలు ఖండిస్తున్నారని తెలిపారు. ప్రపంచ శాంతి కోసం వివిధ దేశాల్లో ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. యుద్ధాల కారణంగా గ్యాస్ సిలిండర్ల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని పేర్కొన్నారు. వెంటనే ఈ ధరలను తగ్గించడంతో పాటు గ్యాస్ సరఫరాలో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గ్యాస్ బుక్ చేసిన వెంటనే వినియోగదారులకు సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కొంతమంది అమెరికా––ఇజ్రాయిల్–– ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలతో మనకు సంబంధం లేదని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అయితే యుద్ధం ఎక్కడ జరిగినా చివరికి నష్టపోయేది పేద, మధ్యతరగతి ప్రజలేనని ఉమామహేష్ పేర్కొన్నారు. వెంటనే యుద్ధాలను నిలిపివేసి ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలని కోరారు.
ప్రభుత్వాలు గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలేదని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా వినియోగదారులకు బుకింగ్ కూడా సరిగా కావడం లేదని ఆయన ఆరోపించారు. ఒకవేళ బుకింగ్ అయినా సిలిండర్‌పై రూ.100 నుంచి రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలను అరికట్టకపోతే ప్రజలు తీవ్రంగా స్పందిస్తారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పార్టీ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, మండల కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సభ్యులు ఇమామ్, రవి, సామెల్, కొండయ్య, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు -- జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్లలో ఫిర్యాదుల స్వీకరణ

» మొత్తం 9 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు
» సంబంధిత విభాగాలకు పంపించి చర్యలు తీసుకుంటామని హామీ



**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం జీడిమెట్ల సర్కిల్–55, గాజులరామారం సర్కిళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
జీడిమెట్ల సర్కిల్–55లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5 దరఖాస్తులు అందాయి. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 2, ఇంజినీరింగ్ విభాగానికి 2, యూబీడీ విభాగానికి 1 దరఖాస్తు వచ్చాయి. అలాగే గాజులరామారం సర్కిల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 4 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో ఇంజినీరింగ్ విభాగానికి 2, టౌన్ ప్లానింగ్‌కు 1, ఎలక్ట్రికల్ విభాగానికి 1 ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా అధికారులు ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందుంచే అవకాశం కల్పించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కొంపల్లి ప్రజావాణిలో 7 వినతులు

## సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డీసీ ఆదేశాలు

**కొంపల్లి, మార్చి 16 భారతీయ వెలుగు**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో పలు వినతులు అందాయి. సోమవారం సిఎంసీ కొంపల్లి సర్కిల్––56 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 7 వినతి పత్రాలు అధికారులకు అందాయి. ప్రజలు ప్రధానంగా ఆస్తి పన్ను వర్గీకరణ మార్పు, కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు, అక్రమ నీటి కనెక్షన్లు, అక్రమ నిర్మాణాలు వంటి సమస్యలపై ఫిర్యాదులు సమర్పించారు. సూరారం సుందర్ నగర్ కాలనీలో మట్టి రోడ్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరారు. సాయిబాబా నగర్ కాలనీలో ప్రభుత్వ నీటి బోరు నుండి అక్రమంగా కనెక్షన్ తీసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మరో వినతి అందింది. ఇక సూరారం ప్రాంతంలో రోడ్డుపై అక్రమంగా కట్టలు నిర్మించడం, ఎదురింటి వద్ద చెత్త వేయడం వంటి



సమస్యలపై కూడా ప్రజలు ఫిర్యాదు చేశారు. అలాగే సుభాష్ నగర్, స్టీల్ సిటీ ప్రాంతాల్లో తెలంగాణ హైకోర్టు ఆదేశాలను పాటించకుండా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిపై వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో పారిశుధ్యానికి ప్రాధాన్యం

» గాజులరామారం సర్కిల్‌లో పబ్లిక్ టాయిలెట్ల శుభ్రత చర్యలు
» షాపూర్‌నగర్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం




**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**
ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం సోమవారం నిర్వహించిన 11వ రోజు కార్యకలాపాలలో భాగంగా పారిశుధ్య సిబ్బంది పబ్లిక్ టాయిలెట్లలో విస్తృతంగా శుభ్రపరిచే, నిర్వహణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా షాపూర్‌నగర్‌లో ఉన్న ఫంక్షనల్ పబ్లిక్ టాయిలెట్‌ను పారిశుధ్య సిబ్బంది పూర్తిగా శుభ్రపరిచారు. టాయిలెట్ ప్రాంగణం, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజలు వినియోగించే ఈ సౌకర్యాలు పరిశుభ్రంగా ఉండటం ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. అదనంగా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు టాయిలెట్ పరిసరాల్లో రంగోలి గీసి ఆకర్షణీయంగా అలంకరించారు. పరిసరాల అందాన్ని పెంచడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు సందేశం ఇవ్వడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పారిశుధ్య విభాగం అధికారులు పేర్కొన్నారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి రోజు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

## -- జోనల్ కమిషనర్‌కు స్థానికుల వినతి

– శ్రేయస్ కన్స్ట్రక్షన్ నిర్మాణాలపై ఆరోపణలు
– జాయింట్ సర్వే నివేదిక వచ్చినా చర్యలు లేవని ఆవేదన

**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**
:మేడ్చల్ గ్రామంలోని పెద్ద చెరువు పరిధిలో ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ ప్రాంతాలను ఆక్రమిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. శ్రేయస్ కన్స్ట్రక్షన్ సంస్థ పెద్ద చెరువు పరిధిలో కాంపౌండ్ వాల్, షెడ్లు, కొన్ని విల్లాల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు.
ఈ విషయమై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో నవంబర్ నెలలో జాయింట్ సర్వే



నిర్వహించినట్లు స్థానికులు పేర్కొన్నారు. అనంతరం డిసెంబర్ నెలలో ఇరిగేషన్ శాఖ అధికారులు తమ నివేదికను సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్‌ను కలిసిన ప్రతినిధి బృందం, శ్రేయస్ లైఫ్ ఫేసెస్ ప్రాజెక్టుపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాకు చెందిన టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల సహకారంతో అక్రమ అనుమతులు పొందుతూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్‌లో జరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించి చెరువు పరిరక్షణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, కృష్ణా రెడ్డి, మనీష్, తేజా తదితరులు పాల్గొన్నారు.




## బౌద్ధ బిక్షవుపై కేసులు ఎత్తివేసి, న్యాయ డిమాండ్లు నెరవేర్చాలి

**ముంబై (మహారాష్ట్ర)ప్రతినిధి మార్చ్ 16 భారతీయ వెలుగు**
పాలి భాష సవర్ధన సమన్వయ సమితి, కుల నిర్మూలన సంఘర్షణ సమితిల ఆధ్వర్యంలో బంతే విమాన్సా పై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం ముంబై ఆజాద్ మైదానంలో నిరసన తెల్పారు. వక్తలు మాట్లాడుతూ ముంబై యూనివర్సిటీ (ఎం.యూ)కి చెందిన పి.ఎచ్.డి రిసర్చ్ విద్యార్థి విమాన్సా ఎం.యూ లో 300మందికి హాస్టల్ ఏర్పాటు, ప్రత్యేక పాలి భాష భవనం, దానికి తగిన ఫండ్ కేటాయించాలని రాతపూర్వకంగా విజ్ఞప్తులు అనేకం చేశారు. డిపార్ట్మెంట్ స్పందించక పోవడం వల్ల ఎం.యూ గెట్ వద్ద సత్యాగ్రహ ఆందోళనకు దిగారు. ఫిబ్రవరిలో కేంద్రమంత్రి కిరణ్ రిట్జు యూనివర్సిటీకి వచ్చిన సందర్భంగా అట్టి అంశాలపై నివేదిక ఇవ్వడానికి బంతేజీ వెళ్ళినప్పుడు రక్షక గార్డ్స్ వచ్చి అయన పై దాడులు చేశారు. పైగా బంతేజీ పైనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. పి.ఎచ్.డి రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేశారు. ఐతే బంతేజీ పై విధించిన కేసుల్ని వెనక్కి తీసుకోవాలి, ఎం.యూ ఛాన్సలర్ రవీంద్ర కులకర్ణిని తక్షణమే సస్పెండ్ చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నిరసనలో గాయకులు సందేశ్ గైక్వాడ్, సుశీల గాంగుర్డే, బంతే పూర్ణ, డాక్టర్ సంఘమిత్ర, సుధ మోహిలే, కామ్రేడ్ శుభోద్ మోరే, కామ్రేడ్ శైలెంద్ర కాంబ్లే, ఇంద్రజీత్ మోహితే, సూరజ్ మౌర్య, సంతోష్ సాతే, ప్రదీప్ అడంగ్లే, డాక్టర్ దీపక్ గోడేశ్వర్, అదిథి పవార్, సంజయ్ సిర్సాట్, వ్యాఖ్యతగా వైభవ్ సోనావ్నే వహించారు.

## ఆర్ జి కె జ్ఞానమాల కమిటీ ఆధ్వర్యంలో మహానుభావులకు 7వ జ్ఞానమాల

ముఖ్య అతిధిలుగా విచ్చేసిన కొడాలి చంటి, ప్రసాద్



**కీసర,మార్చి 16, భారతీయ వెలుగు**
కీసర సర్కిల్ –1 దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని జ్ఞానమాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రతి ఆదివారం పూల మాల కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం (జ్ఞానమాల) 7వ వారాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కొడాలి చంటి, ప్రసాద్ లను ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయుల యొక్క ఆశయాలను వారి యొక్క స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అమెరికాలో ఒక సందర్భంలో ప్రసాద్ ను కలవడం అక్కడ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంలో ముందుకు వెళ్లాలని చర్చించుకున్నామని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం లో మనకు కల్పించిన హక్కుల గురించి ఇంకా అనేక విషయాలు వారు చెబుతూ ఆర్ జి కె కాలనీ, డబుల్ బెడ్ రూమ్ అహ్మద్ గూడ అంబేద్కర్ సంఘానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గొల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్, గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,ముఖ్య సలహాదారు అబ్బులు, కార్యనిర్వాహక అధ్యక్షులు పాము రంగయ్య,కోశాధికారి గాలి సురేష్, సంయుక్త కార్యదర్శులు నామడి రాజా,రామకృష్ణ,సందీప్,సహాయ కార్యదర్శిలు నరేష్,కన్నయ్య, జి.దాసు,ఎండి ఖదీర్,డి నాగేశ్వరరావు, డి అజయ్,ఎం వెంకటేష్,జి ప్రభాకర్,బి గౌతమ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య మరణం.. చివరి క్షణాలు..

▪ రాణా చివరి క్షణాల వీడియో నెటిజన్లను కన్నీరు పెట్టిస్తోంది.

**న్యూ ఢిల్లీ ప్రతినిధి మార్చ్ 16 భారతీయ వెలుగు**
కన్న కొడుకును కళ్ల ముందే మరణానికి సాగనంపడం ఏ తల్లిదండ్రులకైనా నరకం. కారుణ్య మరణానికి కోర్టు అనుమతించడంతో హరీశ్ రాణా లైఫ్ సపోర్ట్ తొలగించే ప్రక్రియ ఢిల్లీ ఎయిమ్స్ లో మొదలైంది. రాణా చివరి క్షణాల వీడియో నెటిజన్లను కన్నీరు పెట్టిస్తోంది. అందులో ఓ మహిళ 'అందరినీ క్షమిస్తూ.. అందరినీ క్షమాపణ అడుగుతూ వెళ్లు' అనడం గుండెలను పిండేస్తోంది. ఆరుగురు వైద్యుల పర్యవేక్షణలో రాణా తన సుదీర్ఘ పోరాటాన్ని ముగించబోతున్నారు.



TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 17, 2026

# బిజెపి ప్రభుత్వ విధాన వైఫల్యంతో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు

- గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని ధర్నా, రాస్తారోకో

**చిగురుమామిడి, మార్చి 16, భారతీయ వెలుగు**



ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఖండించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం విడాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి, సిపిఐ మండలం కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి తెలిపారు, సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని గ్యాస్ కృత్రిమ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ కాళీ సిలిండర్లతో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల పెరిగిన వంట గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు, పశ్చిమసియా యుద్ధం కారణంతో ధరలు పెరిగి సామాన్యునికి భారంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులను తక్షణ ఆపాలని యుద్ధ వాతావరణం పేరుతో కేంద్రం పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు, పాతదారులకే సిలిండర్ అందించాలని డిమాండ్ చేశారు, అంతర్జాతీయ పరిణామాలు అంచనా వేయడంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలం అయ్యిందని తెలిపారు. ధర్నా కార్యక్రమానికి ఎస్సై పృథ్విరాజ్ గౌడ్ చేరుకొని ధర్నాలు విరమింప చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, సిపిఐ నాయకులు గూడెం లక్ష్మి, అందే చిన్న స్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాసరెడ్డి, బందెల శ్రీనివాస్, రాజు, జనార్ధన్, ఉస్మాన్, మొండయ్య, పోచయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పక్కనబెట్టి వైన్ షాపా? ప్రజావాణిలో కాలనీవాసుల ఆందోళన

- పాఠశాలలు, ఆలయాల సమీపంలో ప్రారంభమైన మద్యం దుకాణం
- చర్యలు తీసుకోకపోతే వంటావార్పుతో నిరసనకు సిద్ధమని వెన్నెలగడ్డ నివాసితుల హెచ్చరిక

**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**



నిబంధనలు పక్కనబెట్టి నివాస ప్రాంతంలో వైన్ షాపు ప్రారంభించారని ఆరోపిస్తూ వెన్నెలగడ్డ కాలనీ నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు జోనల్ కమిషనర్‌కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. మేరకు సుచిత్ర -- కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిపై పార్కింగ్ సదుపాయం లేకుండానే వైన్ షాపు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వెన్నెలగడ్డ నివాస ప్రాంతంలో ఉన్న ఈ దుకాణానికి సమీపంలో పాఠశాలలు, ఆలయాలు ఉన్నాయని వారు తెలిపారు. ప్రతిపాదిత స్థలానికి సుమారు 100 మీటర్ల పరిధిలో ప్రైవేట్ పాఠశాల, ఆలయం ఉండగా, దాదాపు 150 మీటర్ల దూరంలో ప్రభుత్వ పాఠశాల కూడా ఉన్నట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల కుటుంబాలు, విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వాణిజ్య సముదాయం నిర్మాణానికి అవసరమైన మున్సిపల్ అనుమతులు, విద్యుత్ శాఖ క్లియరెన్స్, ట్రాఫిక్ శాఖ నుంచి పార్కింగ్‌కు సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే షెడ్డు నిర్మాణం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆ వైన్ షాపు ప్రారంభమై మూడు రోజులు కావడంతో కాలనీలో ఆందోళన మరింత పెరిగింది. సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ వైపుకు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం వాహన రద్దీతో కిక్కిరిసిపోతుంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డుపై పార్కింగ్ సదుపాయం లేకుండా వైన్ షాపు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాల బస్సులు, సాధారణ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశమూ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, కుత్బుల్లాపూర్ జోన్ మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదులు చేసినట్లు కాలనీవాసులు తెలిపారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజావాణిలో మళ్లీ వినతి పత్రం అందజేశామని చెప్పారు. అదేవిధంగా సోమవారం జోనల్ కమిషనర్‌ను ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు చేయగా, నూతనంగా ఏర్పాటు చేసిన వైన్ షాపు వద్దకు స్వయంగా వచ్చి పరిశీలిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు వెన్నెలగడ్డ కాలనీ ప్రెసిడెంట్ అమన్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, సమస్యపై అధికారులు చర్యలు తీసుకోకపోతే కాలనీలో నివసిస్తున్న సుమారు 80 కుటుంబాలు కలిసి సంబంధిత కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహిస్తూ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని వెంటనే వైన్ షాపును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. వైన్ షాపు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సమస్యపై అధికారులు తక్షణమే స్పందించకపోతే న్యాయపోరాటానికి కూడా వెనుకాడబోమని స్థానికులు స్పష్టం చేశారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ అవసరం: ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన వార్డులపై సమీక్ష సమావేశం -- ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు**

**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. ప్రజలను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తూ సమగ్ర మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు.
నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో సమగ్ర మౌలిక వసతులు కల్పించే దిశగా స్పష్టమైన ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, స్మశానవాటికలు, పార్కులు, డ్రైనేజీలు, నాలాలు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించాలని అధికారులకు సూచించారు. అలాగే కాలనీలు, బస్తీలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి వాటిని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ శ్రీకాంతి, ఈఈ భద్రు, డీఈలు పాపమ్మ, అనురాగ్, విరాట్ రాజ్‌కుమార్, వసంత, బాలమురళీ, ఏఈలు సురేందర్ నాయక్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, రవీందర్, కీర్తిరెడ్డి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముని మృతికి కారణమైన అన్న అరెస్టు

**సిద్దిపేట మార్చి 16, భారతీయ వెలుగు**



బోయగల్లి సిద్దిపేటలోని వంగలి రాములు, వంగలి ప్రభు, వంగలి కొండలు అని వారికి సంబంధించిన పాత ఇల్లు దరచేసుకోగా , వంగలి కొండలు పట్టుకొని మిగతా ఇద్దరికీ డబ్బులు చెల్లించినాడు కానీ అట్టి ఇంటిని కొండాల పేరు మీద మార్చుటకు డబ్బులు తీసుకొని కూడా రాములు సంతకం చేయకుండా వేధింపులు చేయుచు మరియు వారి అమ్మమ్మకు చెందిన 60 గజాల భూమిని ఎవరికి తెలవకుండా వంగలి రాములు తన భార్య చంద్రకళ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని అడిగినందుకు కొండాలును రాములు మరియు అతని భార్య చంద్రకళ తిట్టి అవమానించినందున అట్టి అవమానం భరించలేక గత సంవత్సరం 15/02/2026 రోజున వంగలి కొండలు పురుగుల మందు తాగుట వల్ల అది విషమించి 22/02/2026 రోజున అస్వస్థకు గురికాగా తన కుటుంబ సభ్యులు సిద్దిపేటలోని ప్రభుత్వాసుపత్రి తరలించి మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించుండగా 26/02/26 రోజున మరణించినాడని మృతుని యొక్క రెండవ అన్నయ్య వంగలి ప్రభు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపేందర్ ఇన్స్పెకర్ అఫ్ పోలీస్ గారు టూ టౌన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, ఈరోజు నిందితులు అయిన వంగలి రాములు అతని భార్య చంద్రకళను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినదని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

# భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు

- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట
- ట్రాఫిక్ సిఐ వి. నర్సింహా రావు సూచన

**కుత్బుల్లాపూర్, మార్చి 16 భారతీయ వెలుగు**



చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ వి. నర్సింహా రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ నియమాలు, రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించకపోవడం వంటి కారణాల వల్ల జరిగే ప్రమాదాలు మరియు ప్రాణనష్టాలపై వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే భారతీయ న్యాయ సంహిత బి ఎం ఎస్(దీచీూ)లోని సెక్షన్ 105 గురించి వివరించి, చట్టాలను ఉల్లంఘించిన పక్షంలో ఎదురయ్యే శిక్షలపై కూడా విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే రహదారి ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. మొదటి, రెండో, మూడో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు.
విద్యార్థుల్లో రహదారి భద్రతపై బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచిందని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

# నార్సింగిలో దారుణం.. ఆరేళ్ల బాలికపై హత్యాచారం

**హైదరాబాద్ నర్సింగ్ ప్రతినిధి మార్చ్ 16 భారతీయ వెలుగు**




నార్సింగిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడో కామాంధుడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించాడు. ఆ తర్వాత అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించి.. నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు.

# యుద్ధం సాకుతో గ్యాస్ ధర పెంచదు

– బిగజ్వేల్ నియోజకవర్గ సిపిఐపార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ–

**గజ్వేల్ మార్చి 16,భారతీయ వెలుగు**



భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం యుద్ధం సాకుతోని గ్యాస్ ధర పెంచొద్దని అలాగే సామాన్య ప్రజలకు గ్యాస్ అందుబాటులో ఉంచాలని గజ్వేల్ నియోజకవర్గసిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగం కృష్ణ అన్నారు అలాగేసిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం మాట్లాడుతూఅమెరికా సామ్రాజ్యవాద చర్యలకు వ్యతిరేకంగా అలాగే ఇరాన్ పైఆదిపత్యం కోసం చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని దీనివల్ల ప్రపంచ శాంతికి భంగము కలుగుతుందని కాబట్టి అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దేశము ఇరాన్ పై జరుపుతున్న దాడుల వల్ల ప్రపంచంలో అత్యంత విలువైనటువంటి ఆయిల్ నిల్వలు కాలిపోవడం వల్ల మొత్తం ప్రపంచ ఉత్పత్తి నష్టపోతుంది దీనికి ప్రధాన కారణం మంచి ఆదాయ వనరైన ఆయిల్ నిక్షేపాలుగలిగిన ఇరాన్ ను ఆక్రమించుకోవడమే లక్ష్యంగా అమెరికా ఈ దాడులు జరుపుకున్నది దీన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే యుద్ధాన్ని ఆపాలని కోరుతున్నది అలాగే మనదేశంలో ఈ యుద్ధం వల్ల ఆయిల్ కొరత ఏర్పడి ఇప్పటికే దేశంలో చాలా రాష్ట్రాలలో గ్యాస్ కి ఇబ్బంది జరుగుతున్నది ప్రభుత్వమే చెబుతున్నది వంట గ్యాస్ మాత్రమే సరఫరా చేయగలమని వాణిజ్యపరమైన గ్యాస్ సరఫరా ఇబ్బందిగా ఉందని కేంద్ర ప్రభుత్వమే చెబుతున్నది మన దేశ ప్రధాన మంత్రి కూడా అమెరికా పైన ఒత్తిడి పెంచి యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నం చేయాలని అలాగే దేశంలో గ్యాస్ కొరతను ఎదుర్కోవడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ వీటికి నిరసనగా మండల కేంద్రాల్లో ధర్నాలు చేయడం జరుగుతున్నది ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మొట్ట శ్రీను గజ్వేల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడుటంపచంద్రం శీను, సిపిఐపార్టినాయకులు పోతుల శంకరయ్య నర్సింలు రాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి మాట తప్పకుండా ఈనెల 22న రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

– గతంలో మాదిరిగా రైతు భరోసా నిధుల విడుదలలో కాలయాపన చేయొద్దు : ఇంద్రపాల భవాని

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 16 భారతీయ వెలుగు**





తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 15వ విడత అన్నదాన కార్యక్రమం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 22న రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్ర పాల భవాని డిమాండ్ చేశారు. గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రి రైతు భరోసా నిధుల విడుదలలో విషయంలో మాట తప్పారని, ఈసారి మాట తప్పక రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆమె కోరారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం 15వ విడత రైతు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో విడతల కావలసిన రైతు భరోసా నిధులు మార్చి నెల వచ్చిన విడుదల కాకపోవడంతో సాగుకు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని మూడుసార్లు మాట ఇచ్చారని కానీ రైతు భరోసా నిధులు విడుదల కాలేదని తెలిపారు. వచ్చే బడ్జెట్లో రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కేటాయించాలని భవాని కోరారు. అనంతరం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది బాధితులు తమ సమస్యల పరిష్కారంకోసం వస్తుంటారని అటువంటి వారి కోసం ఎంతోకొంత సహకారం అందించాలని ఉద్దేశంతో ప్రతి సోమవారం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం సుమారు 100 మంది వరకు అన్నదానం అందిస్తున్నామని దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరి కొంతమందికి అన్నదానం అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దావత్ అరుణ్, అంబాల విష్ణు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# గేల్ ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు కొడతా

## రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ

క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే మార్మోగిపోతుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో అత్యంత పిన్న వయస్కుడిగా ఐపీఎల్ లోకి అడుగుపెట్టిన ఈ బీహార్ బుడ్డోడు, ఇప్పటికే తన విధ్వంసకర బ్యాటింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. తాజాగా బీసీసీఐ నిర్వహించిన నమన్ అవార్డ్స్ వేడుకలో వైభవ్ సూర్యవంశీ ఒక సంచలన ప్రకటన చేశాడు. ఐపీఎల్ లో 13 ఏళ్లుగా ఎవరికీ సాధ్యం కాని క్రిస్ గేల్ 175 పరుగుల రికార్డును తాను ఈ ఐపీఎల్ 2026 సీజన్ లో బద్ధలు కొడతానని ధీమా వ్యక్తం చేశాడు. గత ఏడాది ఐపీఎల్ 2025లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి అందరినీ ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ, అదే ఊపును 2026 అండర్-19 వరల్డ్ కప్ లోనూ కొనసాగించాడు. ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి భారత్ కు ఆరోసారి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే మ్యాజిక్ ను ఐపీఎల్ స్టేజ్ పై రిపీట్ చేయాలని వైభవ్ భావిస్తున్నాడు. ఆరు సిక్సర్లు కొట్టడం లేదా ఫాస్టెస్ట్ సెంచరీ చేయడం కంటే, గేల్ నెలకొల్పిన అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును అధిగమించడమే తన ప్రధాన లక్ష్యమని ఈ యువ సెన్సేషన్ స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ తన ఖాతాలో ఇప్పటికే అనేక అరుదైన రికార్డులను వేసుకున్నాడు. ఐపీఎల్ లో సెంచరీ బాదిన అతి పిన్న వయస్కుడిగా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ చేసిన యువకుడిగా అతను చరిత్ర సృష్టించాడు. 2013లో పూణే వారియర్స్ పై క్రిస్ గేల్ చిన్నస్వామి స్టేడియంలో చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు ఎవరూ టచ్



# హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అవుట్!?


ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి మరికొద్ది రోజులే సమయం ఉన్న వేళ, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి దాదాపుగా తప్పుకున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల జరిగిన బీసీసీఐ నమన్ అవార్డ్స్ 2026 వేడుకలో హర్షిత్ కనిపించిన తీరు క్రికెట్ అభిమానులను కలిచివేసింది. అతను నడవలేక రెండు కర్రల సాయంతో వేదిక వద్దకు రావడం అందరినీ ఆందోళనకు గురిచేసింది. గత సీజన్ ఛాంపియన్ కేకేఆర్ జట్టులో కీలక పాత్ర పోషించిన ఈ యువ బౌలర్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటుగా మారనుంది. హర్షిత్ రాణాకు మోకాలికి తీవ్రమైన గాయం కావడమే దీనికి కారణం. 2026 టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. ఈ గాయం కారణంగానే అతను వరల్డ్ కప్ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది, అతని స్థానంలో మొహమ్మద్ సిరాజ్ జట్టులోకి వచ్చాడు. ఫిబ్రవరి 9, 2026న ముంబైలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో హర్షిత్ కు మోకాలి శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి దిగడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఐపీఎల్ మార్చి 28 నుంచే ప్రారంభం కానుండటంతో అతను ఆడటం అసాధ్యమని తెలుస్తోంది. బీసీసీఐ వార్షిక అవార్డుల వేడుకలో హర్షిత్ రాణాకు బెస్ట్ ఇంటర్నేషనల్ డెబ్యూ (పురుషుల విభాగం) అవార్డు లభించింది. అయితే, అతను స్టేజ్ ఎక్కి అవార్డు తీసుకునే స్థితిలో కూడా లేకపోవడంతో, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధూమల్ స్వయంగా కిందకు దిగివచ్చి హర్షిత్ కు అవార్డును అందజేశారు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు గెట్ వెల్ సూన్ హర్షిత్ అంటూ మెసేజ్ లు పెడుతున్నారు. కేకేఆర్ తరఫున డెత్ ఓవర్లలో పొదుపుగా బౌలింగ్ చేస్తూ వికెట్లు తీసే హర్షిత్ లేకపోవడం శ్రేయస్ అయ్యర్ సేనకు పెద్ద తలనొప్పిగా మారింది.గత 2024 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ఛాంపియన్ గా నిలవడంలో హర్షిత్ రాణా కీలక పాత్ర పోషించాడు. అతని అగ్రెసివ్ బౌలింగ్, వికెట్లు తీసే నైపుణ్యం జట్టుకు వెన్నెముకగా నిలిచాయి. ఇప్పుడు అతను దూరం కావడంతో అతని స్థానాన్ని భర్తీ చేసే మరో ఫాస్ట్ బౌలర్ కోసం కేకేఆర్ మేనేజ్మెంట్ వెతుకులాట ప్రారంభించింది. మరోవైపు, గాయం తీవ్రత దృష్ట్యా అతను టీమిండియా భవిష్యత్తు సిరీస్ లకు కూడా అందుబాటులో ఉంటాడా లేదా అన్నది సందేహంగా మారింది.

---

# సంజూ శాంసన్ అత్యంత ప్రమాదకరమైన ఆటగాడు

## టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ 2026 ౹20 ప్రపంచకప్‌లో టీమిండియాకు అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా ఓపెనర్ సంజూ శాంసన్‌ను అభివర్ణించారు. సంజూ శాంసన్ తనదైన రోజున పవర్ ప్లేలో ప్రత్యర్థి జట్ల నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలడని గంభీర్ అన్నాడు. ఇండియా మూడోసారి ౹20 ప్రపంచకప్ నెగ్గడంలో సంజు కీలక పాత్ర పోషించాడని, అతని బ్యాట్ పవర్ పట్ల తమకు ఎప్పుడూ అనుమానం లేదని గంభీర్ ప్రశంసలు కురిపించాడు. తొలి ఆరు ఓవర్లలోనే జట్టుని గెలిపించే సత్తా సంజుకు ఉందని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వరల్డ్ కప్ తుది జట్టులో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నప్పటికీ, కేవలం కాంబినేషన్ మార్చడం కోసం కాకుండా జట్టులో మరింత దూకుడు పెంచేందుకే శాంసన్‌ను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గత ఏడాదిన్నర కాలంగా జట్టులో వీలైనంత దూకుడుగా ఆడాలనే సిద్ధాంతంతో ఉన్నామని గంభీర్ పేర్కొన్నారు. అందుకే ఆఫ్ స్పిన్నర్‌కు కౌంటర్ ఇచ్చేందుకు కాకుండా, టాప్ ఆర్డర్ పవర్ పెంచేందుకు, పవర్ ప్లేలో మరింత దూకుడుగా ఆడేందుకే సంజును ఓపెనర్‌గా దింపామన్నారు. ఒక్కొక్కసారి సంజు జోరు మొదలైతే, ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను నిలబెట్టగలడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సంజు మెరుపు బ్యాటింగ్ శైలిపై తమకు ఎలాంటి సందేహాలు లేవని, అతను ఏం చేయగలడో తమకు బాగా తెలుసని గంభీర్ తెలిపారు. టాప్ ఆర్డర్‌లో చెలరేగిపోయే మరో బ్యాటర్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నాకౌట్ సమయంలో శాంసన్‌ను తీసుకొచ్చామని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు ఢిల్లీలోని ఐసీసీ వార్షిక అవార్డుల వేడుక కార్యక్రమంలో గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి



# ఆర్‌సీబీకి పెద్ద ఉపశమనం

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కు పెద్ద ఉపశమనం లభించింది. బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ స్టేడియంలోని భద్రత, సంసిద్ధత చర్యలను పరిశీలించి క్లీన్ చీట్ ఇచ్చింది. దాంతో కర్ణాటక ప్రభుత్వం మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతిచ్చింది. సోమవారం విధాన సౌధలో హోం మంత్రి జి పరమేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాంతో ఆర్‌సీబీ హోమ్ మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు ఆడనుంది. తన రెండో హోమ్ గ్రౌండ్‌గా రాయ్‌పుర్‌లోని షహీద్ వీర్ నారాయణ సింగ్ స్టేడియాన్ని ఎంచుకున్న ఆర్‌సీబీ.. అక్కడ రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది.ఐపీఎల్‌లో ఒక ప్లే ఆఫ్ మ్యాచ్, ఫైనల్ కూడా బెంగళూరులో నిర్వహించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గతేడాది ఆర్‌సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై సీరియస్ అయిన ప్రభుత్వం.. జస్టిస్ కున్హా సారథ్యంలోని కమిటీతో విచారణ జరిపించింది. ఆ కమిటీ సూచనల మేరకు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భద్రతా చర్యలు చేపట్టింది. తొక్కిసలాట వంటి ఘటనలు పునరావృతం కాకుండా చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా 35 వేల మంది ప్రేక్షకులకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే చివరి నిమిషంలో రద్దీని నివారించడానికి మ్యాచ్‌కు ముందు 3, 4 గంటల ముందే స్టేడియం గేట్లను తెరవనున్నారు. మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో టికెట్ కలిగి ఉన్న ప్రేక్షకులకు మెట్రోలో ఉచిత ప్రయాణ వసతి కల్పించనున్నారు.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131